సాక్షి 24|7

గుంటూరు

ఆదివారం
7-1-2018

• బాబోయ్.. ఇవేమి సభలు



పెదనందిపాడు మండలం అన్నపర్రు జన్మభూమి సభలో అంగన్‌వాడీ చిన్నారులను కూర్చోబెట్టిన దృశ్యం

జన్మభూమి సభల్లో ప్రజల నుంచి అడుగడుగునా నిలదీతలు ఎదురవుతున్నాయి. అధికార పార్టీ నేతలు ప్రొటోకాల్‌ను సైతం పక్కకునెట్టి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. అంతర్గత కుమ్ములాటలతో ప్రభుత్వ సభలను పార్టీ కార్యక్రమాలుగా మార్చేస్తున్నారు. వీరి తీరుతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. మరో వైపు ప్రజా స్పందన లేకపోవడంతో అంగన్‌వాడీ పిల్లలను సైతం వదలకుండా సభలకు తీసుకొస్తున్నారు. దీంతో విద్యార్థుల చదువులు అటకెక్కుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో

క్రికెట్ బెట్టింగ్ ముఠా ఆటకట్టు

18లో

SUNDAY SPECIAL



- అడవులను కాపాడేందుకు పరిశోధనలు చేసిన జిల్లా వాసి
- ముందస్తుగా ముప్పును పసిగట్టొచ్చని నిరూపించిన యువశాస్త్రవేత
- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు కైవసం

అడవి తల్లికి ఆత్మ బంధువు

వృక్షాన్ని రా..ప్రాణభిక్షాన్నిరా అని గొంతెత్తి అరిచే అడవి తల్లి ఆత్మఘోషను మనసారా విన్నాడు.. ప్రాణవాయువునిచ్చే అభయారణ్యాలను అగ్ని కణం ఉవ్వెత్తున భీకర జ్వాలై మసి చేస్తుంటే తను ఊపిరాడక విలవిలలాడాడు. ఎలాగైనా అగ్గి రవ్వను ఆదిలోనే ఆర్పేసి పర్యావరణానికి శ్రీరామరక్ష కావాలని కంకణం కట్టుకున్నాడు. చెట్టు, పుట్టల వెంట అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరుగులు పెట్టించాడు. ఇలా నాలుగేళ్లపాటు సంకల్పాన్ని మథించి ‘సెమాంటిక్ వెబ్’ అనే వజ్రాయుధానికి పురుడుపోశాడు. మానవాళికి చల్లని కబురు అందించి ప్రపంచ పటంపై తనొక పుటను లిఖించుకున్నాడు. సమస్త జనానికి ఆయువుపోసే అడవి తల్లికి ఆత్మ బంధువయ్యాడు జిల్లాకు చెందిన యువ శాస్త్రవేత్త గుడికందుల నరసింహారావు.

18లో

రసాభాసగా జన్మభూమి సభలు

- పోలీసు పహారాలో గ్రామ సభలు
- సమస్యలపై అధికారులను నిలదీస్తున్న ప్రజలు
- సభలే వేదికగా టీడీపీలో విభేదాలు బహిర్గతం
- జన్మభూమి సభలో ఆత్మహత్యాయత్నం చేసిన మహిళ


ముత్యాలంపాడు సభలో మాట్లాడకుండా వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు


ఉపాధ్యాయులను నియమించాలని నాదెండ్ల సభలో విద్యార్థుల వినతి

సాక్షి, గుంటూరు

పట్టణం, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా జన్మభూమి సభల్లో ప్రజా సమస్యలపై అధికారులు, అధికార పార్టీ నేతలపై ప్రజలు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. ఒక్క పని కూడా చేయకుండా ఏమొహం పెట్టుకుని వచ్చారంటూ నిలదీస్తున్నారు. గ్రామాల్లో జనం నిలదీతలు, నిరసనల నుంచి తప్పించుకునేందుకు పోలీసు పహారాలో జన్మభూమి సభలను నిర్వహిస్తూ ప్రశ్నించడానికి వచ్చిన వారిని పోలీసుల ద్వారా అడ్డుకుంటున్నారు. ప్రజాస్వామ్యయుతంగా నిర్వహించాల్సిన జన్మభూమి సభలను టీడీపీ సమావేశాలుగా మార్చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అయితే అధికారులు, అధికారపార్టీ నేతలపై సొంత పార్టీ నేతలే విరుచుకు పడుతున్నారు. జిల్లాలో శనివారం జరిగిన జన్మభూమి సభల్లో అధికారుల నిలదీతలు, అధికార పార్టీ నేతలమధ్య విభేదాలు భగ్గుమన్నాయి.

మహిళ ఆత్మహత్యాయత్నం..

అధికారుల చుట్టూ తిరిగి ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ యాలం రమాదేవి అనే మహిళ గుంటూరు నగరంలోని 47వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి సభలో అందరూ చూస్తుండగా కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించింది. దీన్ని గమనిచిన పోలీసులు అడ్డుకుని అధికారులతో మాట్లాడి రేషన్ కార్డు మంజూరుయ్యేలా చూస్తామని నచ్చజెప్పారు.

దాచేపల్లి మండలం ముత్యాలంపాడు జన్మభూమి రసాభాసగా ముగిసింది. జెడ్పీటీసీ మూలగుండ్ల ప్రకాష్‌రెడ్డి ప్రజాసమస్యలపై అధికారులను నిలదీసినా ప్రయోజనం లేకపోవడంతో జన్మభూమి బహిష్కరించారు. కారంపూడి మండలం మిరియాల గ్రామంలో పోలీసుల పహారాలో జన్మభూమి సభ నిర్వహించి ప్రజలు సమస్యలు చెప్పకునే వీలు లేకుండా చేశారు.

ఎంపీపీ నేతను అడ్డుకున్న టీడీపీ నేతలు

బాపట్ల మండలం సువర్టుపురంలో జన్మభూమి సభకు హాజరయ్యేందుకు వెళ్లిన బాపట్ల ఎంపీపీ మానం విజేతను టీడీపీకి చెందిన ఎమ్మెల్సీ వర్గీయులు అడ్డుకోవడంతో గందరగోళం ఏర్పడింది. సత్తెనపల్లి 25వ వార్డులో జరిగిన సభలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్లంచర్ల సాంబశివరావు మాట్లాడుతూ టెండర్లు ముగిసి అగ్రిమెంట్‌లు పూర్తయినా అభివృద్ధి పనులు మాత్రం ముందుకు సాగకపోవడంపై అధికారులను నిలదీశారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో జరిగిన సభలో ఎంపీటీసీ కళ్ళం విజయభాస్కరెడ్డి మాట్లాడుతూ మూడేళ్ల కరువుతో అల్లాడుతున్నా సాగునీరు ఇవ్వడం లేదని, 80 ఏళ్ళు దాటిన వృద్ధులకు సైతం పింఛన్లు ఇవ్వకుండా తిప్పుతున్నారని ప్రభుత్వం విరుచుకు పడ్డారు. దీంతో టీడీపీ నేతలు కలుగజేసుకుని ఆయనపై గొడవకు దిగడంతో రసాభాసగా మారింది.

అధికారులను నిలదీసిన టీడీపీ నేత

వేమూరు మండలం చావలి గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో సాగునీరు ఇవ్వకపోవడంపై టీడీపీ మండల అధ్యక్షుడు అధికారులను నిలదీశారు. తెనాలి పట్టణంలోని 19వ వార్డులో జరిగిన గ్రామసభలో జనం లేక ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. మంగళగిరి మండలం నిడమర్రు లో జరిగిన జన్మభూమి సభల్లో గతంలో జరీబుగా ఉన్న భూములు ఇప్పుడు మెట్ట భూములుగా ఎలా మారుస్తారని గ్రామస్తులు నిలదీయడంతో టీడీపీ నేతలు అక్కడి నుంచి జారుకున్నారు.

టీచర్లను నియమించండి

మా పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేరని, చదువులు ఎలా సాగుతాయని విద్యార్థులు నాదెండ్ల జన్మభూమి – మాఊరు సభలో అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ ఏడాది అనూహ్యంగా ప్రాథమిక పాఠశాలలో 200 మందికి పైగా విద్యార్థులు చేరారని, సరిపడా ఉపాధ్యాయులు లేరని, తమ తల్లిదండ్రులు ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా నేటి వరకూ కొత్త ఉపాధ్యాయుల నియామకం జరగలేదని చిలకలూరిపేట నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారి హేమమణి వెంకటప్ప దృష్టికి తెచ్చారు.

కిడ్నీ దాతను రోగి బంధువులే తెచ్చారు

గుంటూరు మెడికల్:

గుంటూరు వేదాంత హాస్పటల్‌లో కిడ్నీ మార్పిడి కోసం వచ్చిన చిగురుపాటి శివనాగేశ్వరరావుకు కిడ్నీ దాతను అతని కుటుంబ సభ్యులు, బంధువులే తీసుకొచ్చారని ఆస్పత్రి ఎండి డాక్టర్ చింతా రామకృష్ణ చెప్పారు. శనివారం గుంటూరులో జరిగిన విలేకరుల సమావేశంలో

ఆస్పత్రి వైద్యుల పాత్ర లేదు

ఆయన మాట్లాడుతూ రోగి సోదరుడు డాక్టర్ చిగురుపాటి గిరీష్, అతని బంధువు అజయ్, అజయ్‌వద్ద పనిచేసే రావూరి రవి తమ వద్దకు గత ఏడాది ఆగస్టు 4న వచ్చారన్నారు. రోగికి కిడ్నీ దానం చేసేందుకు రావూరి రవి ఉన్నాడని చెప్పి తమ రిజిస్టర్‌లో పేరు నమోదు చేయించుకుని దాత ఫోన్ నెంబర్ ఇవ్వకుండా రవి తన ఫోన్ నెంబర్ రిజిస్టర్ కోసం ఇచ్చినట్లు వెల్లడించారు. రావూరి రవికి వైద్య పరీక్షలు చేయించి రోగికి అక్క కొడుకుగా బంధుత్వాన్ని చూపారన్నారు. కిడ్నీ మ్యాచింగ్ పరీక్షలను హైదరాబాద్ జూబ్లిహిల్స్ ఆస్పత్రిలో ఆగస్టు 8న రవి చేయించుకోగా పదో తేదీన రిపోర్టులు వచ్చాయని పేర్కొన్నారు. తమ ఆస్పత్రి నుంచి గుంటూరు జీజీహెచ్‌కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ అనుమతి కోసం సెప్టెంబర్ 9న లెటర్ తీసుకెళ్లి కొన్ని వారాల తరువాత రవి కిడ్నీ ఇచ్చేందుకు ఇష్టపడలేదని వెల్లడించారు. దీంతో దేవరగట్టు గోపీ అనే పేరుతో అక్క కొడుకు చెప్పి రోగి బంధువులు తమ ఆస్పత్రికి వచ్చి అన్ని పరీక్షలు చేయించుకున్నారని డాక్టర్ రామకృష్ణ చెప్పారు. గోపీకి అన్ని పరీక్షలు సిద్ధమైన పిదప గుంటూరు జీజీహెచ్‌కు ఆపరేషన్‌కు అనుమతి కోసం లేఖ తీసుకుని వెళ్లారన్నారు. తమ ఆస్పత్రిలో ఇద్దరు కిడ్నీ డోనార్లకు శివనాగేశ్వరరావు రోగి బంధువులు ఒకే సిరీస్‌లో చివరి అంకె మాత్రమే తేడా ఉన్న ఫోన్ నెంబర్లు అడ్రస్ ప్రూఫ్‌లో ఇచ్చినట్లు తెలిపారు. రోగి, అతని బంధువులే హాస్పటల్ కళ్లుగప్పి తప్పుడు సమాచారం ఇచ్చి మోసం చేశారన్నారు. కిడ్నీ దానం ఇచ్చేందుకు వచ్చిన ఐడీలు మార్చారని, తప్పుడు ఫోన్ నెంబర్లు ఇచ్చారని, బంధుత్వం లేకపోయినా ఉ న్నట్లు చెప్పి క్రాస్‌మ్యాచింగ్ పరీక్షలు చేయించారని, తప్పుడు అడ్రస్‌లు ఇచ్చారని వెల్లడించారు. రోగి, అతని బంధువులు తప్పులు చేసి తమ ఆస్పత్రి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినట్లు డాక్టర్ రామకృష్ణ చెప్పారు. సమావేశంలో డాక్టర్ పువ్వాడ తిరుమలరవిచందర్ పాల్గొన్నారు.

రూరల్ జిల్లాకు మూడు ఐపీఎస్ అవార్డులు

- అభినందనలు తెలిపిన రూరల్ ఎస్పీ
- త్వరలో డీజీపీ చేతుల మీదగా అవార్డు ప్రదానం



ఎన్.శ్రీనివాసరావు నాగరాజు

గుంటూరు : ప్రజలతో మమేకమై ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఇద్దరు హోంగార్డులతోపాటు ఓ మహిళా కానిస్టేబుల్‌కు ఇంప్రెసీవ్ పబ్లిక్ సర్వీస్ (ఐపీఎస్) అవార్డులు వరించాయి. ప్రతినెలా రాష్ట్రవ్యాప్తంగా పోలీసుల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులను డీజీపీ ప్రదానం చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈక్రమంలో డిసెంబరులో సూర్యలంక మెరైన్ పోలీసు స్టేషన్‌లో హోంగార్డులుగా విధులు నిర్వహిస్తున్న కొక్కిలిగడ్డ నాగరాజు, ఎన్.శ్రీనివాసరావులు బీచ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం సమయంలో ముగ్గురు మహిళలు నదిలో కొట్టుకుపోవడం గమనించి సహసోపేతంగా కాపాడి అప్పట్లో ప్రజలు, పోలీసు ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు నరసరావుపేట –2 టౌన్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ ఇ.రమాదేవికి సమాచారం అందించింది. కానిస్టేబుల్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థినికి కౌన్సిలింగ్ నిర్వహించి ఆత్మహత్యకు పాల్పడకుండా కాపాడింది. విషయం తెలుసుకున్న రూరల్ ఎస్పీ సి.హెచ్. వెంకటప్పలనాయుడు రమాదేవికి సబల అవార్డు అందజేసి అభినందించారు. వీరి ముగ్గురి వివరాలను డీజీపీ ప్రతినెల మాదిరిగానే డీజీపీ కార్యాలయానికి పంపడంతో అక్కడ రాష్ట్రవ్యాప్తంగా విధులు నిర్వహించిన సిబ్బంది వివరాలను పరిశీలించారు. ముగ్గురు మహిళలను కాపాడిన ఇద్దరు హోంగార్డులకు మొదటి బహుమతి, సమయస్ఫూర్తితో వ్యవహరించి విద్యార్థినిని కాపాడిన మహిళ కానిస్టేబల్‌కు ద్వితీయ బహుమతిని శనివారం ప్రకటించారు. త్వరలో వీరు డీజీపీ మాలకొండయ్య నుంచి అవార్డు అందుకోనున్నారు.

Main Sponsor **విజయ్ డిజిటల్** | Supported by **విజేత** Fresh Healthy Living | Powered by **Options** the new face of smart phones

SAKSHI MEDIA GROUP · www.sakshi.com

సమర్పిస్తున్నాం

ఈ పేజీలో నిర్దేశించిన షాపులలో కొనుగోలు చేయండి.

లక్కీడ్రా కూపన్ పొందండి.. లక్షాధికారి కండి...

మరియు మరెన్నో కన్సొలేషన్ బహుమతులు పొందండి

1వ సాక్షి పండుగ సంబరాలు — డిసెంబర్ 24-2017 నుండి జనవరి 07-2018 వరకు

నేడే చివరి రోజు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి వస్తోంది.

సాక్షి పండుగ సంబరాలు గత 8 సంవత్సరాలుగా హైదరాబాద్, వైజాగ్ మరియు విజయవాడ నగరాలలో ఘన విజయం సాధిస్తూ... ఎంతో మందిని లక్షాధికారులను చేసింది. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం గుంటూరులో అతి పెద్ద షాపింగ్ ఫెస్టివల్‌ని **విజయ్ డిజిటల్** వారి సౌజన్యంతో **సాక్షి** మీ కోసం తెస్తుంది. ఈ పండుగ సంబరాలలో మీరు పాలుపంచుకుని మీ కస్టమర్లకు పండుగ ఆనందాన్ని కలుగ జేయండి.

పండుగ సంబరాల కాలంలో ఈ క్రింద సూచించిన షాపులలో షాపింగ్ చేసి ప్రతిరోజూ వారు అందించే లక్కీ కూపన్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులతో పాటు 15 రోజులు రోజూకో **లక్ష నగదు బహుమతి** కూడా గెలుచుకునే అద్వితీయ అవకాశాన్ని పొందండి.



Co-Sponsors

- సరిపూడి SUZUKI గుంటూరు
- హోల్‌సేల్ & రిటైల్ ఫ్యాబ్రిక్ స్టోర్ — మూర్తి ఫ్యాషన్స్ — లాలాపేట - అరండల్‌పేట, గుంటూరు.
- CORPORATE VENTURES — THE NEW ERA IN DEVELOPMENT — A UNIT OF CORPORATE ASSOCIATES — Door No. 6-10-2/1, 10/3, Arundelpet, Guntur - 2 — ☎ 0863-6552444, 8101010168, 8101010169 — www.corporateassociates.in
- ISO 9001 : 2015 — రాగూర్ మోడరన్ రా రైస్ మిల్ — అమరావతి రోడ్, గుంటూరు — ✆223 6299, 235 4092, 929 999 3492

GIFT Sponsors: XXX సంస్కారవంతమైన సోప్ · Smart Life Fitness Equipment & Cycles · CELKON Mobiles · TWILLS · Sree Balaji GHEE SWEETS గుంటూరు · WHITE HOUSE FASHION FOR MEN · Radio Partner RED FM 93.5

గమనిక : విజయ్ డిజిటల్, విజేత సూపర్ మార్కెట్, ఆప్షన్స్ మొబైల్ షోరూమ్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రచురించిన షోరూమ్స్‌లో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి.

సాక్షి పండుగ సంబరాలు

13వ రోజు డ్రా విజేతలు

వేదిక : ఆప్షన్స్ మొబైల్స్, 4/9 బ్రాడీపేట, గుంటూరు

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	036998	పి.అనూష	మూర్తి ఫాషన్స్
మొదటి కన్సొలేషన్	029049	గీతిక	ఆప్షన్స్ మొబైల్స్
రెండవ కన్సొలేషన్	055231	యన్.లోకేష్	విజేత సూపర్ మార్కెట్
మూడవ కన్సొలేషన్	059395	వి. పూర్ణ	రాగూర్ రైస్ మిల్
నాల్గొవ కన్సొలేషన్	051200	సురేంద్ర	మూర్తి ఫాషన్స్
ఐదవ కన్సొలేషన్	068963	పి.పోన్ను స్వామి	విజయ్ డిజిటల్

సాక్షి పండుగ సంబరాలు

14వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు

వేదిక : విజేత సూపర్ మార్కెట్ — బృందావన్ గార్డెన్స్ 6వ లైను, గుంటూరు-7





మీ కోసం

ఆధ్యాత్మికం

పిట్టలవానిపాలెం: మండలంలోని చందోలులో వేంచేసి ఉన్న శ్రీబగళాముఖి బండ్లమ్మ అమ్మ వారి దేవాలయం, ఖాజీపాలెంలోని కాశీవిశ్వ నాథస్వామి దేవాలయం, చందోలు శ్రీలింగోద్భవ క్షేత్రాల్లో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక ప్రత్యేక పూజలు జరుగుతాయి.

కరెంటు బిల్లులు

పిట్టలవానిపాలెం: మండలంలోని కోడూరు, సంగుపాలెం గ్రామాలలో ఆదివారం కరెంటు బిల్లులు చెల్లించవచ్చని ఏఈ పెరుగు శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కోడూరులో, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సంగుపాలెం గ్రామాలలో కరెంటు బిల్లులు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

బాపట్లటౌన్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యం బారినపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులకు సీఎం సహాయ నిధి నుంచి వచ్చిన చెక్కులను శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు కావూరి శ్రీనివాసరెడ్డి అందజేశారు. చెరువుజమ్ములపాలెం గ్రామానికి చెందిన ఐనంపూడి సుబ్బారావుకు రూ.20 వేలు, నరసాయపాలేనికి చెందిన వల్లభవరపు పద్మకు రూ. 18 వేలు, బేతపూడి గ్రామానికి చెందిన కోటా పూర్ణకు రూ.30,510, ఈతేరు గ్రామానికి చెందిన దమ్ము మరియమ్మకు రూ.30 వేల చెక్కులు పంపిణీ చేశారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల	
ఒక్క క్షణం	అలంకార్
వివేకం	అన్నపూర్ణ
హలో	శ్రీనివాస
ఖాజీపాలెం	
ఎంసీఏ	విజయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
పిట్టవానిపాలెం	
ఇంద్రసేన	వెంక్రటామా పిక్చర్ ప్యాలెస్
కర్లపాలెం	
అడ్వెంచర్	తిరుమల వెంకటేశ్వర

దత్తతంటే ఇదేనా..?

- స్టువర్టుపురంలో ఎంపీపీని సభకు రాకుండా అడ్డగింపు
- జన్మభూమిలో మరోసారి బయటపడ్డ టీడీపీ వర్గ విభేధాలు
- జనం రాకపోవడంతో విద్యార్థులతో ముగిస్తున్న సభలు



ఎంపీపీ మానం విజేతను నిలదీస్తున్న స్టువర్టుపురం గ్రామస్తుడు దామోదర్



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీపీ మానం విజేత

బాపట్ల: దత్తతంటే ఇదేనా..ఏడాదికి ఒక్క సారి వచ్చి ఉపన్యాసాలు చేయటానికి గుర్తు కొస్తామా..? మీ ఉపన్యాసాలు మాకొద్దు లే...నీవు ఇక్కడికి రావాల్సిన అవసరం లేదంటూ స్టువర్టుపురం గ్రామస్తులు బాపట్ల ఎంపీపీ మానం విజేతను జన్మభూమి గ్రామ సభకు రానివ్వకుండా రోడ్డు మీదనే అడ్డుకున్నారు. తొలుత టీడీపీలోని ఒక వర్గానికి చెందిన ఉపసర్పంచ్ భోగిరి ప్రసాద్ వర్గం ఎంపీపీ మానం విజేతను అడ్డుకుంది. పోలీసుల జోక్యంతో వారిని మాట్లాడకుండా సర్దిచెప్పి సభను జరిపించారు. శనివారం స్థానిక స్టువర్టుపురంలో గ్రామసభ జరిగింది. ఈ సభకు హాజరయ్యేందుకు ఎంపీపీ మానం విజేత వస్తుండటంతో ఉపసర్పంచ్ భోగిరి ప్రసాద్‌తోపాటు కొంతమంది ప్రజలు అడ్డుకున్నారు. స్టువర్టుపురం దత్తత గ్రామంగా తీసుకున్నారని.. గ్రామంలో కనీసం ఒక్క సిమెంటు రోడ్డు అభివృద్ధి గురించి కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి ఇక్కడికి వచ్చి సభలు నిర్వహించి వెళ్లటమే జరుగుతుందని ఆరోపించారు. దీంతో పోలీసులు వారిని వారించడంతో సభ నిర్వహించారు.

మాటలు కాదు.. చేసి చూపండి..

మాటలు చెప్పి వెళ్లటంకాదు.. ఇక్కడ సమస్యలు పరిష్కరించండి అంటూ స్థానికులు దామోదర్, ప్రభుదాసులు ఎంపీపీ మానం విజేత ప్రసంగాన్ని అడ్డుకున్నారు. గ్రామస్తులకు కనీసం ప్రభుత్వ పరమైన సాయం కూడా అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడవద్దంటూ ఎంపీపీ మానం విజేత ఎదురువాదనకు దిగ్గారు. పెన్షన్లు పంపిణీ చేసి సభ నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయ్యారు.

స్టువర్టుపురంలో భగ్గుమన్న టీడీపీ విభేదాలు

బాపట్ల మండలంలోని స్టువర్టుపురం గ్రామంలో టీడీపీలోని అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ వర్గానికి చెందిన ఉపసర్పంచ్ భోగిరి ప్రసాద్ ఎంపీపీని అడ్డుకోవటం తీవ్ర చర్చనీయాంశమైంది. పెన్షన్లు, నివేశన స్థలాలు, పక్కా ఇళ్లు కోసం ప్రశ్నించేందుకు గ్రామస్తులు సభకు రాగా, టీడీపీ వర్గీయులే సభను అడ్డుకునేందుకు, ఎంపీపీని రాకుండా చేసేందుకు కూర్చోవడంతో మిగిలిన ఒకరిద్దరు మాత్రమే మాట్లాడి అక్కడి నుంచి వెళ్లి పోయారు.

విద్యార్థులే ఆ సభకు ప్రజలు

వెదుళ్లపల్లిలో గ్రామసభ ఉదయం 10 గంటలకు సభ ప్రారంభమౌవుతుందని ముందురోజు నుంచే ప్రచారం చేస్తునప్పటికీ 11 గంటల వరకు సభకు ప్రజలు హాజరు కాలేదు. దీంతో అక్కడే ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, హైస్కూలు నుంచి విద్యార్థులను పిలిపించి సభను ప్రారంభించారు. వృద్ధులు పెన్షన్ కోసం మాత్రమే వచ్చారు. దీంతో అంగన్‌వాడీలు, సాక్షరాభారతి, రైతులను వెంటనే పిలిపించి సభ నిర్వహించారు. వెదుళ్ళపల్లి సభలో ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ పాల్గొని కొద్ది సేపు ఉపన్యాసం చేసి వెళ్లిపోయ్యారు.

చేసిన పనులు చెప్పండి

జన్మభూమిలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారిణి ఉషారాణి



అబద్దాలు చెప్పవద్దని అధికారులకు హితవు పలుకుతున్న ధనగోవిందరెడ్డి

భవనంవారిపాలెం(పిట్టలవానిపాలెం): చేసిన పనుల గురించి చెప్పుకోండి, అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేయవద్దని గ్రామస్తుడు మద్దికర ధనగోవిందరెడ్డి అధికారులను నిలదీశారు. భవనంవారిపాలెంలో శనివారం జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. అధికారులు ఆయా శాఖల అభివృద్ధిని వివరిస్తుండగా ధనగోవిందరెడ్డి కలుగజేసుకుని పై విధంగా స్పందించారు. మూడో విడత రుణమాఫీ జరగకపోయినా జరిగిందంటూ చెప్పడం మంచి పద్ధతి కాదని మండిపడ్డారు. 6 శాతంగా ఉన్న వృద్ధి రేటును 12 శాతంగా ఉందని చెప్పటం సిగ్గు చేటన్నారు. రుణమాఫీ జరిగిందని చెప్పడంతో బ్యాంకుల చుట్టూ తిరగలేక అల్లాడిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో నీటి కుంటలు తీయించామని, బోర్లు వేస్తామని చెప్పారు కానీ వాటి గురించి పట్టించుకున్న నాథులు లేరని గ్రామానికి చెందిన మోదుగుల సాంబిరెడ్డి తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదయిన అర్జీదారులకు అందరికీ పింఛన్‌లు ఇస్తామని గతంలో పాలకులు అన్నారని, తక్షణమే అర్హులందరికీ పింఛన్‌లు ఇప్పించాలని జెడ్పీటీసీ సభ్యులు ఎస్. నారపరెడ్డి డిమాండ్ చేశారు. ఎంపీడీవో గణేష్‌బాబు, తహసీల్దార్ చిన్నం సుధారాణి, ఎంఈవో వి.వెంకటేశ్వరరావు, ఏఈలు మెహనరావు, శ్రీనివాసరావు, ఏవో లోకేశ్వరి, గ్రామ కార్యదర్శి ఎస్.వెంకటేశ్వర్లు, బాపట్ల సీడీపీవో గీతాంజలి, సూపర్‌వైజర్ అన్నపూర్ణ, వైద్య సిబ్బంది నరసింహారావు, వెంకటరెడ్డి ఉన్నారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని గ్రామానికి చెందిన చెన్నారెడ్డి భారతమ్మకు రూ.3, 42, 500 ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కు అందజేశారు. ఆయనతో పాటు పిట్టు సాయిబాబురెడ్డి, భవనం బసివిరెడ్డి, ఎంపీపీ బి.వి.సులోచన, నారాయణ ఉన్నారు.

కేవీఆర్‌పై విమర్శలు సరికాదు

కార్మిక సంఘం నాయకులు

బాపట్లటౌన్: వ్యవసాయ కళాశాలలోని నాన్ టీచింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీఆర్‌పై టైంస్కేల్ యూనియన్ నాయకులు ఆరోపణలు చేయడం సరికాదని వ్యవసాయ కళాశాల క్షేత్రం కార్మిక సంఘం నాయకులు పి.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ కళాశాల క్షేత్రంలో శనివారం కార్మిక సంఘం నాయకులు విలేకరులతో మాట్లాడారు. కేవీఆర్ ముద్రించిన కరపత్రంలో ఎక్కడా టైం స్కేల్ వర్కర్స్‌కి హెచ్‌ఆర్‌ఏ తెచ్చామని రాయలేదన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో టైంస్కేల్ వర్కర్స్ ఉద్యమానికి సహకరించామన్నారు. ఆ విషయాన్ని టైంస్కేల్ వర్కర్స్ నాయకులు వక్రీకరించి కేవీఆర్‌పై అసత్య ఆరోపణలు చేయటం సరికాదన్నారు.

రేపు అల్లూరులో జన్మభూమి

పిట్టలవానిపాలెం: మండలంలోని అల్లూరు గ్రామంలో సోమవారం 'జన్మభూమి–మాఊరు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో యు.గణేష్‌బాబు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొంటారని, గ్రామస్తులు సమస్యలపై అర్జీలు అందజేయవచ్చునని పేర్కొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే రచ్చబండ

పాతనందాయపాలెం(కర్లపాలెం): పూర్తిగా రుణమాఫీ చేస్తామని రైతులు, మహిళలకు ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి, సీఎం అయిన తరవాత వారిని మోసం చేశాడని ఎమ్మెల్యే కోన రఘుపతి ఆరోపించారు. మన ఇంటికి మన ఎమ్మెల్యే, రచ్చబండ -పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తనందాయపాలెం, పాత నందాయపాలెం గ్రామాలలో ఎమ్మెల్యే

- రుణమాఫీ పేరుతో రైతులు, మహిళలను మోసం చేసిన సీఎం చంద్రబాబు
- ఎమ్మెల్యే కోన రఘుపతి

కోన రఘుపతి పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాతనం దాయపాలెంలోని కల్యాణ మండపంలో వైఎస్సార్ సీపీ కర్లపాలెం మండల అధ్య క్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి అధ్యక్షతన రచ్చబండ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పింఛన్లు పొందుతున్న 300 మంది లబ్ధిదారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కోన


రచ్చబండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసు కునేందుకు జగనన్న ప్రజా సంకల్ప యాత్ర చేస్తున్నారని చెప్పారు. నియోజక వర్గంలోని ప్రజల సమస్యలు తెలుసుకు నేందుకు రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్ర మాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పింఛన్లు ఇవ్వడం లేదయ్యా..

నా భర్త చనిపోయి 18 ఏళ్లు అయినా ఇప్పటి వరకు వితంతు పింఛను మంజూరు చేయలేదని కొత్తనందాయపా లేనికి చెందిన కుంచాల లక్ష్మి ఎమ్మెల్యే కోన రఘుపతికి తన గోడు వినిపించింది. బియ్యం కార్డు ఉన్నా, క్యాన్సిలయ్యింది అంటూ రెండేళ్ల నుంచి బియ్యం ఇవ్వటం లేదని ఆట్ల స్వామిరెడ్డి తెలిపారు. శవనం సుబ్బారెడ్డి, ఏట్ర సామ్రాజ్యం, ఆట్ల చినసుబ్బారెడ్డి, ఆట్ల రాధారెడ్డి, దొంతిబోయిన పోలిరెడ్డి, శవనం సాంబిరెడ్డి, శవనం సుబ్బారెడ్డి, పాతనందాయపాలెం గ్రామానికి చెందిన కుంచాల వెంకటేశ్వరరెడ్డి, చీరాల నరసా రెడ్డి, సాంబిరెడ్డి, మున్నం సుబ్బారెడ్డి ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టుకున్నా పింఛన్లు మంజూరు చేయటం లేదని ఆవే దన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత అర్హులైన వారందరికీ పింఛన్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ నేతల చేరిక

పాతనందాయపాలెంలో జరిగిన రచ్చ బండలో ఎంపీటీసీ సభ్యురాలు పోతు రాజు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోన సమక్షంలో టీడీపీకి చెందిన పాతనందాయపాలెం గ్రామ ఉప సర్పంచ్ భర్త పోతురాజు కోటేశ్వర రావు, రావి శ్రీనివాసరావు, ఆత్మకూరి శ్రీనివాసరావు మరికొంతమంది వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కోన రఘుపతి పార్టీ కండువాలు కప్పి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ కర్లపాలెం మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, బాపట్ల టౌన్ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాష్‌రావు, రూరల్ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, కర్లపాలెం మండల ఉపాధ్యక్షుడు పందరబోయిన సుబ్బారావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మరుప్రోలు శివారెడ్డి, అక్కల శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఉయ్యూరు లీలా శ్రీనివాసరెడ్డి, ఆట్ల అయ్యప్పరెడ్డి, ఏట్ర తిరుపాల్‌రెడ్డి, ఆట్ల నారాయణరెడ్డి, పగడం రామచంద్రారెడ్డి, పార్టీ యువ జన విభాగం మండల కన్వీనర్ యల్లా వుల ఏడుకొండలు, ఎంపీటీసీ సభ్యులు పోతురాజు వెంకటేశ్వరమ్మ, కూచిపూడి శ్యామ్యూల్ జాన్, పాతనందాయపాలెం ఉప సర్పంచ్ ఏట్ర గోవర్ధనరెడ్డి, పార్టీ నేతలు తోట వెంకటరమణ, కాగిత నాగే శ్వరరావు, దొంతిరెడ్డి శివారెడ్డి, పందర బోయిన శ్రీనివాసరావు, ఏట్ర చిరం జీవిరెడ్డి, కావూరి శ్రీనివాసరెడ్డి, రావి బ్రహ్మారెడ్డి కావూరి పోలిరెడ్డి, నరసారెడ్డి, కుంచాల పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమమా, పార్టీదా?

అధికారులపై జెడ్పీటీసీ సభ్యుడు నారపరెడ్డి ఆగ్రహం



ఫ్లెక్సీలో ఎమ్మెల్యే చిత్రం లేకపోవడంపై అధికారులను ప్రశ్నిస్తున్న జెడ్పీటీసీ నారపరెడ్డి

భవనంవారిపాలెం(పిట్టలవాని పాలెం): ఇది ప్రభుత్వ కార్యక్రమమా..? లేక పార్టీ కార్యక్రమమా..? అంటూ జెడ్పీటీసీ సభ్యుడు చిరసాని నారపరెడ్డి అధికారులను నిలదీశారు. శనివారం భవనంవారిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ కంబాల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. జన్మ భూమి గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్, సీఎం చంద్రబాబు చిత్రపటాలు మాత్రమే ముద్రించి ఉండ డాన్ని తప్పుబట్టారు. ప్రజల చేత ఎన్నికైన బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి, ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు చిత్ర పటాలు ఎందుకు ముద్రించలేదని మండల ప్రత్యేకాధికారిణి ఉషారాణిని ప్రశ్నించారు. దీంతో ఆమె స్పందిస్తూ పొరపాటు జరిగిం దని, ఇకముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. ఈ విషయంపై గ్రామానికి చెందిన మద్దికర ధనగోవిందరెడ్డి, దొంతిరెడ్డి కోటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థినులకు అభినందనలు


ఫ్లోర్‌బాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు

చింతాయపాలెం (కర్లపాలెం): ఫ్లోర్ బాల్ రాష్ట్ర బాలికల జట్టుకు తమ పాఠశాల విద్యార్థినులు నలుగురు ఎంపికయ్యారని చింతాయపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులను ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అద్దంకిలో రాష్ట్రస్థాయిలో జరిగిన జిల్లా జట్టు ఎంపిక పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరిచి, అండర్–19 బాలికల జట్టుకు ఆర్.త్రివేణి, జి.తేజస్విని, అండర్–17 బాలికల జట్టుకు ఎం.అనూరాధ, టి.అలేఖ్య ఎంపికయ్యారని తెలిపారు. మహారాష్ట్రలో ఈ నెల 10 నుంచి జరిగే జాతీయస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలలో రాష్ట్ర జట్టుకు తమ విద్యార్థులు ఆడతారని వివరించారు. విద్యార్థులు, పీఈటీ గోపీని ఉపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుపతయ్య, రాజశేఖర్, సుభాస్‌చంద్రబోస్ తదితరులు అభినం దించారు.

ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా సుబ్బారావు ఎన్నిక


ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యులు

కర్లపాలెం: ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తూనుగుంట్ల వెంకట సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా కూనం చంద్రశేఖర్, కోడూరి చంద్రం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పి.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, కె.మురళీ, టి.లలితబాబు, కె.వెంకటేశ్వర్లు, బి.కిషోర్, పి.సత్యనారాయణ, ఎం.రామకృష్ణను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా పోకూరి సుబ్బారావు, పి.నాగేశ్వరరావు వ్యవహరించారు.

పుస్తకాల పంపిణీ

కర్లపాలెం: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని జెడ్పీటీసీ సభ్యుడు గుంపుల కన్నయ్య సూచించారు. పెదగొల్లపాలెం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యాజ్యోతి పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్పు కనకరత్నం, హెచ్ ఎం ఏడుకొండలు, మాజీ సర్పంచ్ బొమ్మన బోయిన సాంబయ్య పాల్గొన్నారు.

కనుల పండువగా వెంకన్న కల్యాణం

బాపట్లటౌన్: మండలంలోని రామానగర్‌లో శనివారం రాత్రి తిరుమల తిరుపతి దేవ స్థానం అర్చకులతో వెంకటేశ్వరస్వామి కల్యా ణాన్ని కనుల పండువగా నిర్వహించారు. హిందూ ధర్మప్రచార పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవంలో భాగంగా మధ్యాహ్నం నగర సంకీర్తన, భజన కోలాటం, అన్నమా చార్య కీర్తనలు, 5 నుంచి 6 గంటల వరకు హరికథ కార్యక్రమం నిర్వహించారు. 7.30 గంటలకు శ్రీనివాస కల్యాణం వైభవంగా జరిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కమిటీ సభ్యులు చిల్లా సత్యనారాయణ, రామిశెట్టి నరశింహరావు, పులుగు వెంకటేశ్వ రరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యల వెల్లువ

యాజలి(కర్లపాలెం): జన్మభూమి–మాఊరు గ్రామసభలకు ప్రజా సమస్యలు వెల్లువెత్తాయి. మండలంలోని యాజలి గ్రామంలో సర్పంచ్ గుండ్రెడ్డి శివ అధ్యక్షతన ఎంపీడీవో శరత్‌బాబు ఆధ్వర్యంలో, పెదపులుగువారిపాలెం గ్రామంలో సర్పంచ్ కోమట్ల కృష్ణ చలపతిరెడ్డి అధ్యక్షతన తహసీల్దార్ ఎన్.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి–మాఊరు కార్యక్రమాలు జరిగాయి. యాజలిలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన ధర్మారావు తను గృహం, మరుగుదొడ్లు నిర్మించుకున్నప్పటికీ బిల్లులు సక్రమంగా ఇవ్వలేదని ఎంపీడీవో శరత్‌బాబుకు తెలిపారు. ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. పెదపులుగువారిపాలెం, యాజలి జన్మభూమి గ్రామసభలకు పింఛన్లు, గృహాలు మంజూరు చేయాలని అధిక సంఖ్యలో అర్జీలు అందజేశారు. ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఏఎంసీ చైర్మన్ పెనెమెత్స ఆంజనేయరాజు, ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి పద్మ, మార్పు మణిమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లు నిర్మించుకున్నా బిల్లులు రాలేదని ఎంపీడీవో శరత్‌బాబుకు చెబుతున్న ధర్మారావు

కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

బాపట్లటౌన్: వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు నిర్వ హించారు. మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్ యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంటర్వ్యూ జరిపారు. ఆన్‌లైన్ టెస్ట్ ద్వారా విద్యార్థులు 13 మందిని ఎంపిక చేశారు. వారిలో గ్రూప్ డిస్కషన్స్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు జరిపి నలుగురు విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి ఒక సంవత్సరం శిక్షణ ఇచ్చి తర్వాత ఏడాదికి రూ. 4.2 లక్షలు చొప్పున వేతనాలు అందజేస్తామన్నారు. ఎంపిక చేసిన వారిలో ఛండీఘర్ ప్రధాన కార్యాలయం నుంచి ఇద్దరు, హైదరాబాద్ నుంచి ఒకరు చొప్పున ప్రతినిధులు, కళాశాల అసోసియేట్ ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ బి.వి.ఎస్.ప్రసాద్, ప్రాంగణ ఎంపిక విభాగాధిపతి బి. హరిబాబు ఉన్నారు.


పరీక్షలు రాస్తున్న వ్యవసాయ విద్యార్థులు

భవిష్యం



మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణసేవ–ఖాళీలేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6 గంటలకు, సీట్లు 17 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 19 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (ఇంద్ర) రాత్రి 8.15 గంటలకు, సీట్లు 17 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (గరుడ) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 36 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలకు, సీట్లు 24 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్ (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలకు, సీట్లు 38 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలకు, సీట్లు 2 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలకు, సీట్లు 29 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలకు, సీట్లు 21 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 33 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలకు, సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (సూపర్ లగ్జరీ) రాత్రి 10.15 గంటలకు, సీట్లు 36 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు



సాగునీటి సమాచారం

దుగ్గిరాల: కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 816 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 523, తూర్పు కాల్వకు 85, బ్యాంక్ కెనాల్‌కు 100, నిజాంపట్నం కాల్వకు 41 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం శనివారం 538.30 అడుగుల వద్ద ఉంది. ఇది 184.8035 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,304 ఎడమకాలువకు 7,191, ఎస్‌ఎల్‌బీసీకి 2,032, లోలెవల్ కెనాల్ 173 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 18,700 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయంకు 1,980 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది . శ్రీశైలం జలాశయం నీటి మట్టం 869.30 అడుగుల వద్ద ఉంది. ఇది 138.6135టీఎంసీలకు సమానం.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌లో శనివారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.450, గరిష్ట ధర రూ.700, మోడల్ ధర రూ.550 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	09	సొర	8, 13
వంకాయ	10, 15	పొట్ల	18,20
బెండ	20	పెద్ద చిక్కుళ్లు	25, 40
మిర్చి	23, 26	చావ	35
కాకర	25, 35	కంద	34
బీర	30	బీట్‌రూట్	20
క్యాలీఫ్లవర్	15, 20	కీర	17
క్యాబేజీ	15	ఫ్రెంచిబీన్స్	35
క్యారెట్	45	క్యాప్సికం	45
దొండ	18, 25	అల్లం	44
బంగాళదుంప	16	మునగ(ఒకటి)	10,12
ఉల్లిపాయలు	45, 48	చిలగడ దుంప	20, 28
గోరుచిక్కుళ్లు	25	పండుమిర్చి	35
దోస	24		

–కొరిటెపాటు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	:	172
చికెన్ స్కిన్‌లెస్	:	182

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.96

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
30.4°/15.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

- పాలేకర్ వ్యాఖ్యలతో ఇరకాటంలో ప్రభుత్వం
- రగిలిపోతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు
- స్పీకర్ హడావుడి ప్రెస్‌మీట్
- సీఎంది ఒకమాట.. స్పీకర్‌ది మరోమాట



ప్రకృతి వ్యవసాయం శిక్షణ ప్రారంభం కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఎం

సీన్ రివర్స్

సాక్షి, అమరావతి బ్యూరో: 'ప్రకృతి వ్యవసాయం మంచిది.. ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ వద్ద మంచి ప్రొడక్ట్ ఉంది.. నేను మంచి మార్కెట్ మేనేజరుగా ప్రమోట్ చేస్తా' నంటూ పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం శిక్షణ ప్రారంభ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అయితే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి సీఎం చేస్తున్న ప్రయత్నాలు వికటిస్తున్నాయి. దీనికి ఆదిలోనే హంస పాదు ఎదురవుతోంది. ప్రకృతి వ్యవసాయం విజయవంతం అయిన సంఘటనలు అరుదుగా ఉన్న నేపథ్యంలో 2018 సంవత్సరాన్ని 'ప్రకృతి వ్యవసాయ సంవత్సరం'గా పరిగణించాలని సీఎం ఇచ్చిన పిలుపు ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసింది. ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ గత ఏడు రోజులుగా ప్రకృతి వ్యవసాయంలో శిక్షణ శిబిరంలో చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెడుతున్నాయి. దీంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. పాలేకర్ మాటలను ఖండించిపోతే తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతోందని, పలువురు ప్రభుత్వం వద్ద గగ్గోలు పెట్టడంతో ప్రభుత్వ పెద్దలు దిద్దుబాటు చర్యలు ప్రారంభించారు. పాలేకర్ శిక్షణ శిబిరానికి ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించి తప్పు చేశామన్న భావన ఉన్నతాయి వర్గాల్లో వ్యక్తం అవుతోంది.

అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో..

ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో స్పీకర్ కోడెల శివ ప్రసాదరావు శనివారం హడావుడిగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఘర్షణ వాతావరణం పనికిరాదని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులపై, వ్యవసాయ యూనివర్సిటీ మూసేయాలని పాలేకర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని పేర్కొనడం గమనార్హం. మొదట పాలేకర్ ద్వారా సత్తెనపల్లెలో తానూ రైతులకు శిక్షణ ఇప్పించానన్నారు. ఆయన సేంద్రీయ వ్యవసాయంపై వ్యతిరేక ప్రచారం చేయటం తగదన్నారు. ప్రకృతి వ్యవసాయం మంచిదే దానికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదని వ్యాఖ్యానించారు. దీంతోపాటు లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయలేమని స్పీకర్ స్పష్టం చేశారు. సీఎం మాటలకు భిన్నంగా స్పీకర్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ప్రధానంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోనే వారిని శాంతింపజేసేందుకే విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈనెల 8వతేదీన శాస్త్రవేత్తలు, పాలేకర్‌తో కలిపి సీఎం సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో చాల గ్రామాల్లో ఆవులు లేవని, గోమూత్రంతో పంటలు కాపాడుకోవటం సాధ్యమా అని వ్యవసాయ శాస్త్రవేత్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పాలేకర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



మాట్లాడుతున్న వర్సిటీ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్

గుంటూరు రూరల్: ఏఎన్‌యూ ఎదురుగా జరుగుతున్న ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమంలో భాగంగా దేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని వ్యాఖ్యానించిన ప్రకృతి సేద్య నిపుణుడు, శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. శనివారం నగరంలోని లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలేకర్ వ్యాఖ్యలతో వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారన్నారు. రైతులకు మేలు చేయడానికి శాస్త్రవేత్తలు విశేష కృషి చేస్తున్నారన్నారు. సంఘం కార్యదర్శి డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ.. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు రైతులకు ఆలయాల వంటివని, అవి ప్రతిక్షణం రైతులకు మేలు చేయడానికే పరితపిస్తున్నాయని అన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానం మేలైనదే అయినప్పటికీ, అనుచిత వ్యాఖ్యలు చేయడం సుభాష్ పాలేకర్‌కు తగదన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్యాపకుల సంఘం సభ్యులు, శాస్త్రవేత్తలు తదితరులు ఉన్నారు.

ట్రెజరీలో అవినీతిపై విచారణ వేగవంతం

సాక్షి, అమరావతి బ్యూరో: ట్రెజరీ కార్యాలయంలో వెలుగు చూస్తున్న వరుస అవినీతి కుంభకోణాల నేపథ్యంలో, గుంటూరులోని ఉప ఖజానా కార్యాలయ ప్రతిష్ట మసక బారుతోంది. ఇప్పటికే తెనాలి, రేపల్లెతో పాటు పలు ప్రాంతాల్లో ట్రెజరీ ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించారు. వీటి విచారణ తుది దశకు చేరుకొని కొంతమంది ఉద్యోగులపై ఇప్పటికే వేటు పడింది. అయితే 2104–15లో గుంటూరు ట్రెజరీ కార్యాలయంలో పనిచేసే ఓ ఉద్యోగి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, ఇద్దరు మహిళా ఉద్యోగుల పాస్‌వర్డ్‌లను సీక్రెట్‌గా తెలుసుకొని, వాటి ద్వారా రూ.10లక్షలకు పైగా సొమ్ము స్వాహా చేశారు. ఈ సమయంలో డీడీపీ సురేంద్రబాబు వ్యవహారిస్తున్నారు. ఈ వ్యవహారంలో ఆయనను బాధ్యుని చేస్తూ ప్రభుత్వంలో సెలవులో వెళ్ల మని చెప్పింది. తరువాత కొన్ని రోజులకు నాగార్జున యూనివర్సిటీలో పోస్టింగ్ ఇచ్చింది. ప్రస్తుతం విచారణను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, ప్రస్తుత సత్తెనపల్లి ఎస్‌టీవీ చలంను శుక్రవారం గుంటూరు ట్రెజరీ కార్యాలయంలో రహస్యంగా విచారించారు. ఈ కుంభకోణానికి సంబంధించిన విషయాలపైన రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన షాబుద్దీన్ అనే అధికారి, ఎన్‌టీఓ నుంచి పలు విషయాలను సేకరించినట్లు తెలిసింది. వీలైనంత త్వరగా విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం ఉపక్రమించింది. గతంలో సీఎస్‌బీఎస్ (కార్పొరేషన్ నేషనల్ బ్యాంకింగ్ సర్వీస్) ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఇతర బిల్లుల చెల్లింపులు జరిగేవి. ఈ విధానంలో చేతివాటం ప్రదర్శినట్లు సమాచారం.

'అనుమానాస్పద' కేసులో మృతదేహం వెలికితీత

లింగంగుంట్ల(పెదకూరపాడు): అనుమానాస్పద కేసులో పూడ్చిన మృతదేహం వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించిన సంఘటన మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సారెకుక్క వీరబాబు గత డిసెంబర్ 28న తన ఇంటిలో చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, బంధువులు సహజ మరణంగా భావించి 29న క్రైస్తవ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ నెల 5న వీరబాబు తల్లి శాంతకుమారి తన కుమారుడు మృతిపై అనుమానాలు ఉన్నట్లు పెదకూరపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి శనివారం తహశీల్దార్ కేవీ శ్రీనివాసులు, సీఐ కట్టా శ్రీనివాసరావు, జీజీహెచ్ వైద్యులు వి.కృష్ణమూర్తి సమక్షంలో వీరబాబు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిర్వహించారు.

వివాహిత అనుమానాస్పద మృతి

తాడేపల్లి(తాడేపల్లి రూరల్): పోలకంపాడులో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. సూర్యాపేట నడికూడి మండలం చెక్కవారిపాలెంలో నివాసం ఉండే సూరేపల్లి వీరబాబు, రాజేశ్వరి ప్రేమించుకొని 9 నెలల క్రితం పెద్దలను ఒప్పించి వివాహం చేసుకున్నారు.వివాహం అనంతరం వీరబాబు తన తల్లితండ్రులు, భార్యతో కలిసి తాడేపల్లి మకాం మార్చారు. గత 20 రోజులుగా భార్యాభర్తల మధ్య తరచూ వివాదం జరగడం, రాజేశ్వరిని విచక్షణా రహితంగా కొడుతున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే శుక్రవారం సాయంత్రం తాను నిద్రిస్తుండగా, రాజేశ్వరి ఉరివేసుకుందని వీరబాబు చెబుతున్నాడు. రాజేశ్వరి తల్లి రాణి మాత్రం తన కూతురిని కట్నం తీసుకురమ్మని రోజూ వేధిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై ప్రతాప్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న జిల్లా రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు

దుర్గి: మండలంలోని అడిగొప్పల క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై బి.సుబ్బానాయుడు వారి బృందం, ముగ్గురు ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. నిందితులు ప్రకాశం, గుంటూరు జిల్లాల వారు. వీరిపై వివిధ మండలాల్లో 125 ట్రాన్స్‌ఫార్మర్లు, 70 కేసులు, 21 పోలీసు స్టేషన్ల పరిధిలో రాగి వైరు దొంగిలించారని, వనపర్తి సుబ్బోజి (సత్తెనపల్లి), పాలపర్తి సాంబయ్య (లింగంగుంట్ల, పెదకూరపాడు మండలం), ఒక జువినైల్, వీరిని బొల్లాపల్లిలో జిల్లా రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు వద్ద హాజరుపర్చి, మాచర్ల కోర్టుకు హాజరు పర్చినట్లు తెలిపారు. రాగి వైరు ప్లేట్లను కొనుగోలు చేసిన పోలిశెట్టి రవిని గుంటూరులో అరెస్టు చేసినట్లు తెలిపారు. గురజాల డీఎస్పీ ప్రసాద్, మాచర్ల సీఐ దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భర్త హత్య కేసులో భార్య అరెస్టు



మాట్లాడుతున్న సీఐ శోభన్‌బాబు, ఎస్సైలు చంద్రశేఖర్, రామాంజనేయులు, వెనుక శ్రీవిద్య

నాదెండ్ల (చిలకలూరిపేట): భర్త హత్య కేసులో భార్యను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం నాదెండ్ల పోలీస్ స్టేషన్‌లో రూరల్ సీఐ శోభన్‌బాబు వివరాలు వెల్లడించారు. ముగ్గురు నిందితులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. డిసెంబర్ 19వ నాదెండ్ల మండలం సాతులూరు సమీపంలోని పొనుగుపాడు కాలువ వద్ద అనుమానాస్పద స్థితిలో పొనుగుపాడుకు చెందిన నల్లబోతు నరేంద్ర (27) మృతి చెందిన సంగతి విదితమే. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుడి భార్య శ్రీవిద్యకు తన అక్క భర్త గొట్టిపాటి వీరయ్యచౌదరితో వివాహానికి ముందే అక్రమ సంబంధం ఉంది. అయితే తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హతమార్చేందుకు ప్రియుడు వీరయ్యచౌదరితో కలిసి నిర్ణయించుకున్నారు. ముందస్తు పథకం ప్రకారం గొట్టిపాటి వీరయ్యచౌదరి, మృతుడు నరేంద్రను గత నెల 19న పిలిపించి మద్యంలో సైనెడ్ కలిపి తాగించి హత్య చేశాడు. మరో ఇద్దరు గుంజి బాలరాజు, పూజల చౌడయ్యల సహకారంతో మృతదేహాన్ని కారులో తీసుకొచ్చి పొనుగుపాడు కాలువ వద్ద పడవేశారు. కేసును విచారించిన పోలీసులు వీరయ్యచౌదరి, గుంజి బాలరాజు, పూజల చౌడయ్యను శుక్రవారం అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. శ్రీవిద్యను శనివారం నరసరావుపేటలో అరెస్టు చేశారు. కేసును ఛేదించటంలో ప్రధాన భూమిక పోషించిన ఎస్సై కె.చంద్రశేఖర్, ట్రైనీ ఎస్సై రామాంజనేయులును అభినందించారు. సహకరించిన సిబ్బంది బాబూరావు, ఇస్మాకు, తిరుపతిరావు, జానీవలి, కోటేశ్వరరావు, వెంకటరావు, శశికుమార్, బెనర్జీ, గోపీ, ఇస్రాయేల్, అలీ, చిన్నబ్బాయి, ఆశీర్వాదంలను అభినందించారు.

'సాక్షి'తో ముందస్తు పండుగ శోభ

ఎస్‌వీఎన్‌కాలని (గుంటూరు): గుంటూరులో 'సాక్షి' పండుగ సంబరాల్లో విజేతల ఇంట ముందస్తు పండుగ సంబరాలు నెలకొంటున్నాయి. రోజుకొక విజేతను లక్షాధికారి చేస్తూ 'సాక్షి' పండుగ సంబరాలు గుంటూరులో విజయవంతంగా దూసుకెళ్తున్నాయి. చివరి దశకు చేరుకుంటున్న ఈ సంబరాలు మరో రెండు రోజులు ఇద్దరు విజేతలను లక్షాధికారిగా నిలబెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. శనివారం 'సాక్షి' పండుగ సంబరాలు 13వ రోజు లక్కీడ్రా విజేతలను ప్రకటించారు.

- విజయవంతంగా కొనసాగుతున్న సంబరాలు
- 13వ రోజు విజేత పి.అనూష, మూర్తి ఫ్యాషన్స్ కస్టమర్

బ్రాడీపేటలోని అప్షన్స్ మొబైల్స్‌లో

నగరంలోని బ్రాడీపేట 4/9లోని అప్షన్స్ మొబైల్స్‌షోరూంలో శనివారం 13వ రోజు డ్రా విజేతల ఎంపిక ప్రక్రియ కొనసాగింది. 12వ రోజు డ్రా విజేత షేక్ ఖాజా తన చేతులమీదుగా 13వ రోజు డ్రా విజేతను ఎంపిక చేశారు. ఇందులో మూర్తి ఫ్యాషన్స్ కస్టమర్ పి.అనూషను బంపర్ బహుమతి రూ.లక్ష నగదు వరించింది. అప్షన్స్ మొబైల్స్ గుంటూరు మేనేజర్ నరేష్, షోరూం సిబ్బంది, ఇక్కడకు విచ్చేసిన పలువురు కస్టమర్లు డ్రాలను తీసి ఐదుగురు కన్సోలేషన్ బహుమతుల విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి, మేనేజర్ చిత్తరంజన్ తదితరులు పాల్గొన్నారు. డ్రా ప్రక్రియ పారదర్శకంగా కొనసాగడం పట్ల కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


'సాక్షి' సంబరాల్లో లక్కీ డ్రా తీస్తున్న ఎస్‌కే ఖాజా

13వ రోజు డ్రా విజేతలు వీరే

'సాక్షి' పండుగ సంబరాల్లో భాగంగా 13వ రోజు శనివారం నిర్వహించిన డ్రాలో మూర్తిఫ్యాషన్స్ కస్టమర్ పి.అనూష బంపర్ బహుమతిగా రూ.లక్ష నగదును సొంతం చేసుకున్నారు. మొదటి కన్సోలేషన్ బహుమతిని గీతిక (అప్షన్స్ మొబైల్స్), రెండో కన్సోలేషన్ ఎన్.లోకేష్ (విజేత సూపర్‌మార్కెట్), మూడో కన్సోలేషన్ వి.పూర్ణ (ఠాగూర్‌మోడ్రన్ రా రైస్‌మిల్) నాలుగో కన్సోలేషన్ సురేంద్ర (మూర్తిఫ్యాషన్స్), ఐదో కన్సోలేషన్ ఎస్.పాన్నుస్వామి (విజయ్ డిజిటల్స్) గెలుపొందారు.

స్పాన్సర్లు వీరే

'సాక్షి' పండుగ సంబరాలకు ప్రధాన స్పాన్సర్‌గా విజయ్ డిజిటల్స్ వ్యవహరిస్తుంది. స్పాన్సర్‌గా విజేత సూపర్‌మార్కెట్, పవర్డ్ బై గా అప్షన్స్ మొబైల్స్, కోస్పాన్సర్‌గా సరిపూడి సుజుకి, మూర్తి ఫ్యాషన్స్, కార్పొరేట్ వెంచర్స్, ఠాగూర్ మోడరన్ రైస్‌మిల్ వ్యవహరిస్తున్నాయి. గిఫ్ట్ స్పాన్సర్‌గా ట్రిపెక్స్ సోప్స్, స్టార్‌లైఫ్, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్ ఫ్యాషన్ ఫర్ మెన్, నిత్యం వంటనూనెలు, బాలాజీ స్వీట్స్ వ్యవహరిస్తున్నాయి.

కొనుగోలుదారుల్లో ఉత్సాహం

గుంటూరులో కొనసాగుతున్న 'సాక్షి' పండుగ సంబరాలు విశేష ప్రజాదరణ పొందుతున్నాయని, అప్షన్స్ మొబైల్స్‌కు వస్తున్న కస్టమర్ల నుంచి మంచి స్పందన లభిస్తోందని అప్షన్స్ మొబైల్స్ గుంటూరు మేనేజర్ నరేష్ హర్షం వ్యక్తం చేశారు. ఊహించనిరీతిలో కస్టమర్లను బహుమతులు వరించడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న 12వ రోజు లక్కీడ్రా విజేత షేక్ ఖాజా మాట్లాడుతూ 'సాక్షి' పండుగ సంబరాలు కస్టమర్లకు ముందస్తుగానే సంక్రాంతి పండుగ శోభను తెస్తున్నాయన్నారు. గుంటూరులో 'సాక్షి' పండుగ సంబరాలు జనవరి 7వ తేదీ వరకు కొనసాగుతాయని సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి టీవీ పార్టనర్‌గా సాక్షి టీవీ, రేడియో పార్టనర్‌గా రెడ్ ఎఫ్ఎం వారు వ్యవహరిస్తున్నారు.

'సాక్షి' యాజమాన్యానికి ధన్యవాదాలు



కొనుగోలుదారుల్లో ఉత్సాహం నింపేలా 'సాక్షి' పత్రిక యాజమాన్యం చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ముందుగా అభినందనలు తెలుపుతున్నాను. మాది పొత్తూరు వారి తోట నివాసం. చిన్న వ్యాపారం చేసుకుంటున్నాను. కార్పొరేట్ వెంచర్స్ ప్లాట్ కొనుగోలు చేశాను. అక్కడి సిబ్బంది నా వివరాలు నింపి 'సాక్షి' పండుగ సంబరాల కూపన్ అందించారు. ఊహించని విధంగా రూ.లక్ష బహుమతిని నేనే గెలుపొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. – షేక్ ఖాజా, 13వ రోజు రూ.లక్ష బహుమతి విజేత

మంచి స్పందన



'సాక్షి' పండుగ సంబరాలకు విశేష ప్రజాదరణ లభిస్తోంది. ఇందులో భాగస్వామ్యులమైన అప్షన్స్ మొబైల్స్‌కు కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన వస్తోంది. వారి ఆసక్తి, అంచనాలకు తగ్గట్టుగా మొబైల్స్ కొనుగోళ్లు చేపట్టడంతోపాటు, బహుమతులు గెలుపొందడంతో కస్టమర్లలో ఉత్సాహం నెలకొంటోంది. – నరేష్ ఆకుల, గుంటూరు మేనేజర్, అప్షన్స్ మొబైల్స్

సీపీఎస్ అంతం కోసం ఉద్యమించాలి

నగరంపాలెం (గుంటూరు): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించే వరకు ప్రభుత్వ యంత్రాంగం ఉద్యమించాలని పెన్షన్ సాధన సమితి కన్వీనర్, ఏపీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు షేక్ బాజిత్ తెలిపారు. శనివారం మెడికల్ కళాశాల ఎదుట ఉన్న ఎన్‌జీవో హోంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాజిత్ మాట్లాడుతూ ఉద్యోగుల పాలిట శాపంగా సీపీఎస్ విధానం మారిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో తాలుకా స్థాయిలో మంగళవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు నగరంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతుందన్నారు. ఎన్‌జీవో జిల్లా సెక్రటరీ రాంబాబు మాట్లాడుతూ ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఏపీ ఎన్‌జీవో నగర శాఖ అధ్యక్షుడు కేవీఎన్ సుకుమార్, నగర ఎన్జీవో కార్యదర్శి ఎంవీఎన్ మూర్తి, జిల్లా జాయింట్ సెక్రెటరీ బి.హరికిషన్ పాల్గొన్నారు.

9న తాలూకా కేంద్రాల్లో ధర్నాలు

గుంటూరు ఎడ్యుకేషన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు తాలూకా కేంద్రాల్లో జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. హనుమంతరావు, వీవీ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో తెలిపారు.

పెద సాంబయ్యను పరామర్శించిన పిన్నెల్లి

గుంటూరు ఈస్ట్: జీజీహెచ్ అత్యవసర విభాగంలోని న్యూరాలజీ వార్డులో చికిత్స పొందుతున్న వైఎస్సార్ సీపీ వెల్దుర్తి మండల ఎంపీపీ చంద్రమ్మ భర్త పెదసాంబయ్యను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. వైద్యులను సంప్రదించి సాంబయ్య ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వెల్దుర్తి మండలం గంగ్లకుంటలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి టీడీపీ వర్గీయులు పెద సాంబయ్యపై దాడి చేసి గాయపరిచారని చెప్పారు. ప్రస్తుతం పెద సాంబయ్య ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే డీఎస్పీ కోరామని చెప్పారు. ఎస్పీని కలిసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయనున్నట్లు వివరించారు. పార్టీ నాయకుడు బూడిద శ్రీనివాసరావు ఉన్నారు.


పెద సాంబయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి

బీజేపీ, టీడీపీలపై భ్రమలు తొలగాయి

కొరిటెపాడు(గుంటూరు): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను ఉల్లంఘించాయని, టీడీపీ, బీజేపీలపై ప్రజల్లో ఉన్న భ్రమలు తొలగిపోయాయని సీపీఎం రాష్ట్ర వర్గ సభ్యుడు వి.కృష్ణయ్య విమర్శించారు. గుంటూరులోని గడ్డిపాటి కల్యాణ మండపంలో రెండు రోజులపాటు జరుగనున్న సీపీఎం 23వ జిల్లా మహాసభలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మోదీ అధికారంలోకి రావటానికి ఎన్నో హామీలు ఇచ్చారని, ఇందులో భాగంగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారని, కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆత్మహత్యలు, అప్పులు ఎన్నో రెట్లు పెరిగాయని తెలిపారు. మహాసభల సందర్భంగా పార్టీ సీనియర్ నాయకుడు పోపూరి రామారావు పతాకావిష్కరణ చేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు తమ గళంతో సభికులను అలరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు స్వాగతోపన్యాసం చేశారు. రాష్ట్ర నాయకులు కేఎస్‌హెచ్ బాబూరావు, డి.రమాదేవి, వై.వెంకటేశ్వరరావు, వై.నేతాజీ, జేవీ రాఘవులు, వి.శివనాగమణి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

18న వైద్య ఉద్యోగి మృతిపై మెజిస్టీరియల్ విచారణ


గుంటూరు మెడికల్: వైద్య ఉద్యోగి నన్నం రవికుమార్ మృతిపై ఈనెల 18న మెజిస్టీరియల్ విచారణ నిర్వహిస్తున్నట్లు విచారణ అధికారి, నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి జి. రవీందర్ తెలిపారు. ఈ మేరకు శనివారం గుంటూరు జీజీహెచ్‌లోని నోటీస్ బోర్డులో పబ్లిక్ నోటీసును అంటించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం పరిధిలో పొన్నూరు ఆరోగ్య కేంద్రంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నన్నం రవికుమార్ నవంబర్ 17న పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 22న మృతి చెందాడు. వైద్య ఆరోగ్యశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది వేధింపులే కారణమంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలను పోస్ట్ చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ కోన శశిధర్ వైద్య ఉద్యోగి మృతిపై మెజిస్టీరియల్ విచారణ చేయాలని నరసరావుపేట ఆర్డీఓను నియమించారు. ఈనెల 18న గుంటూరు తహశీల్దార్ కార్యాలయంలో మెజిస్టీరియల్ విచారణ చేస్తున్నట్లు శనివారం పబ్లిక్ నోటీస్ ద్వారా తెలియజేశారు.

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకు చట్టం చేయాలి

గాంధీనగర్(విజయవాడ): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు జైబాబు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో జైబాబు మాట్లాడుతూ 29న గుంటూరులో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

బస్సులో వదిలేసిన బ్యాగ్ అప్పగింత

తెనాలిఅర్బన్: చెరుకుపల్లి నుంచి తెనాలి వస్తున్న బస్సులో శనివారం ఒక బ్యాగ్ కన్పించింది. దానిని గమనించిన కండక్టర్ వి.సునీత బ్యాగ్‌ను ఆర్టీసీ అధికారులకు అందజేశారు. దానిలో ల్యాబ్‌టాప్, ఇతర విలువైన పత్రాలున్నాయి. దానిపై ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా బాధితుడికి ఫోన్ చేశారు. తన పేరు కె.అశోక్ కుమార్ అని, తనది హైదరాబాద్ అని చెప్పారు. బ్యాగ్ విషయం తెలియజేసి అతడిని శనివారం తెనాలి రప్పించారు. పోగొట్టుకున్న బ్యాగ్‌ను డిపో మేనేజర్ శేషగిరిరావు, అసిస్టెంట్ మేనేజర్ విజయలక్ష్మి, కార్యాలయ సూపరింటెండెంట్ కిషోర్ అందజేశారు. అతడు కండక్టర్ సునీతకు కృతజ్ఞతలు తెలిపారు.



    c) SIDBI d) SEBI
    e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
    a) Bank for International Settlements Committee
    b) Banking Regulation Committee
    c) Financial Stability Board
    d) Global Financial System
    e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
    a) IBA b) NABARD
    c) RBI d) SIDBI
    e) RIDF
25. What is 'fiat money'?
    a) The currency backed by Government Guarantee
    b) The currency backed by tangible assets
    c) The currency backed by gold reserves
    d) The currency backed by budgetary support
    e) None of the above
26. Where is the head office of SMERA?
    a) Chennai b) Gurugram
    c) New Delhi d) Mumbai
    e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
    a) Product Control
    b) Product Enhancement
    c) Product Enrichment
    d) Product Marketing
    e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
    a) It can now be issued as a standalone facility
    b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
    c) CPs can be underwritten by a bank
    d) It can be issued for a minimum period of 7 days
    e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
    a) Fixed Deposit Account
    b) Savings Bank Account
    c) Recurring Account
    d) Demat Account
    e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
    a) Bear Market
    b) Bull Market c) Pig Market
    d) High Market
    e) None of the above
31. Currency swap is an instrument to manage:
    a) Interest Rate Risk
    b) Currency Risk
    c) Cash flows in different currencies
    d) All of the Above
    e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
    a) 5 digits b) 10 digits
    c) 11 digits d) 7 digits
    e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
    a) FIU b) DRI c) SEBI
    d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
    a) 5 years b) 10 years
    c) 15 years d) 20 years
    e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
    a) Canara bank
    b) Punjab National Bank
    c) ICICI Bank-Robotic locker facility
    d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
    a) 1 month b) 3 months
    c) 6 months d) 9 months
    e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
    a) Vidya Lakshmi
    b) Vidya Saraswathi
    c) Graduate Loan
    d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
    a) August 2003 b) August 1991
    c) August 1989 d) August 1999
    e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
    a) Bind the financer to obey the guidelines of the regulator
    b) Keep the financer with adequate capital
    c) Make necessary provisions as applicable
    d) Only a & b
    e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

కిడ్నీ కేసు కలకలంపై విజిలెన్స్ ఆరా

గుంటూరు మెడికల్ : తప్పుడు అడ్రస్ పత్రాలతో కిడ్నీ దానం చేసి ఆపరేషన్లు చేయించుకున్నట్లు ఆరోపణలు రావటంతో విజిలెన్స్ అధికారులు ఈ కేసుపై ఆరా తీశారు. గుంటూరు జీజీహెచ్ అధికారులను శనివారం కలిసి ఆస్పత్రిలో ఎన్ని కిడ్నీ మార్పిడి ఆపరేషన్లకు అనుమతులు ఇచ్చారు, ఎన్ని ఆస్పత్రుల్లో ఎన్ని ఆపరేషన్లు జరిగాయి, వారికి కిడ్నీ దాతలు ఇచ్చిన అడ్రస్ పత్రాలన్నీ అందజేయాలని కోరారు. రెండు రోజుల్లో వివరాలను అందజేస్తామని ఆస్పత్రి అధికారులు వారికి తెలిపారు. గుంటూరు వేదాంత హాస్పటల్స్‌లో కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌కు చిగురుపాటి శివనాగేశ్వరరావు కిడ్నీ దాతల వివరాలు తప్పుడువి అందజేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తొలి కిడ్నీ దాత అడ్రస్ ప్రూఫ్‌లు తప్పుడివి ఇవ్వటంతో అతడిపై నరసరావుపేటలో కేసు నమోదు అయ్యింది. దీంతో రెండో దాత గోపీని సిద్ధం చేసుకుని అతడి అడ్రస్ ఆధారాలు సైతం తప్పుడువి ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది. శనివారం 'సాక్షి'లో ఈ విషయంపై కథనం ప్రచురితం అవ్వటంతో విజిలెన్స్ అధికారులు తమకు పూర్తి వివరాలు అందజేయాలని ఆస్పత్రి అధికారులను కోరారు. కాగా కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే శివనాగేశ్వరరావుకు కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌కు అనుమతులు ఇచ్చిన జీజీహెచ్ అధికారులపై సైతం ఆరోపణలు వస్తున్నాయి. విజిలెన్స్ అధికారులు లోతుగా విచారణ నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

మత్స్యకారులకు క్షమాపణ చెప్పాలి

మత్స్యకార సంఘ నాయకుల డిమాండ్

తాడేపల్లి రూరల్ (మంగళగిరి) : తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం పడవలరేవులో మత్స్యకార హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫిషర్‌మెన్ సొసైటీ కార్యదర్శి నడకుదిటి శివయ్య, అగ్నికుల క్షత్రియ ఐక్యవేదిక కన్వీనర్ ఓలేటి రాములు మాట్లాడుతూ 2013 ఎన్నికల పర్యటనలో భాగంగా మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని, ఎమ్మెల్సీ కేటాయిస్తామని, ఉపాధిని కాపాడతానని చెప్పి ఓట్లు వేయించుకున్న చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆ హామీలను గాలికి వదిలేశారన్నారు. ఎస్టీలో చేర్చే అంశంపై విశాఖపట్నంలో చంద్రబాబునాయుడును కలిసిన మత్స్యకారులపై విరుచుకుపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారులను రకరకాలుగా దూషిస్తూ, బెదిరించడం అంటే వృత్తిని, మత్స్యకారులను దూషించడమేనని అన్నారు. తక్షణమే మత్స్యకారులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో మత్స్యకార హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు సైకం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో కరువుకాటకాలకు చెక్

వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్‌పాలేకర్



ఏఎన్‌యూ : ప్రకృతి వ్యవసాయం ద్వారా సేద్యం చేసే పంటలు కరువుకాటకాలను తట్టుకుంటాయని, ఇతర వ్యవసాయ పద్ధతుల కంటే ఇది ఎంతో అత్యుత్తమ విధానమని ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్‌పాలేకర్ అన్నారు. ఏపీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో ప్రకృతి వ్యవసాయంపై జరుగుతున్న శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం పాలేకర్ పలు అంశాలపై రైతులకు అవగాహన, శిక్షణ కల్పించారు. రసాయనిక పద్ధతిలో వ్యవసాయం చేస్తే తోటలు కరువుకాటకాలను తట్టుకోలేక నశించిపోతాయని చెప్పారు. ఖర్చు తక్కువతో కూడిన ప్రకృతి వ్యవసాయం చేస్తే అన్ని పరిస్థితులను పంటలు తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. అతి వర్షాభావాన్ని, బెట్టను కూడా తట్టుకోగలవని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో మొక్కల్లో ఉండే పోషకాలు, మొక్కల ఆకులు వర్షాన్ని తట్టుకుని ఉండ గలిగే శక్తినిస్తాయన్నారు. అన్ని పరిస్థితులను తట్టుకునే శక్తి మొక్కలకు ఆవుపేడ ద్వారా లభిస్తుందని తెలిపారు. ఇతర పద్ధతుల్లో వ్యవసాయం చేసే మొక్కలకు 10 శాతం కరువు, కాటకాలను తట్టుకునే శక్తి ఉంటే ప్రకృతి వ్యవసాయంలో 90 శాతం శక్తి ఉంటుందన్నారు. ఆఫ్రికన్ దేశాలతో పోలిస్తే మన దేశంలోనే నేల క్రమక్రమంగా ఎడారిగా మారుతోందన్నారు. రసాయన, సేంద్రియ వ్యవసాయాల వల్ల మనం సారవంతమైన నేలలను ఎడారిగా మార్చుకుంటున్నామని తెలిపారు. ఈ పరిస్థితి నుంచి బయటపడాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమని చెప్పారు.

కాల్చేసిన ఉపద్రవం



ఘటనా స్థలిలో సహాయక చర్యలు

గన్నవరం: బతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులను విధి బలి తీసుకుంది. పనిచేస్తున్న చోటే మృత్యువు కబళించింది. కాగుతున్న ఐరాన్ ద్రవం లావా మాదిరిగా ఎగిసిపడి శరీరంపై పడి ఇద్దరు అగ్నికి ఆహుతయ్యారు. మరో ఏడుగురు తీవ్రంగా కాలిన గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషాదకర సంఘటన మండలంలోని సూరంపల్లి సమీపంలోని జీఎస్ అల్లాయ్ కంపెనీలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది.

ఘటన జరిగింది ఇలా..

విజయవాడకు చెందిన గంటా ప్రసాదరావు పదేళ్లుగా ఈ ఫ్యాక్టరీనే నడుపుతున్నారు. పాత ఇనుమును సేకరించి కరగపెట్టి ఓడలు తయారీ, వివిధ సంస్థలకు అవసరమైన ఐరన్ ఆకృతులను తయారు చేస్తుంటారు. ఇక్కడ రాష్ట్రంతో పాటు ఒడిశా, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కార్మికులు సుమారు 150 మంది వరకూ పనిచేస్తున్నారు. రోజూ ఉదయం 9 నుంచి 6 గంటల వరకూ వీరంతా విధుల్లో ఉంటారు. శనివారం మధ్యాహ్నం 2 గంటల పాటు కరెంట్ కోత విధించడంతో పనికి విఘాతం కలిగింది. దీంతో ఐరన్ కరిగించే ట్యాంక్ వద్ద పనిచేసే కార్మికుల్లో ఎనిమిది మంది, అదనంగా మరో రెండు గంటలు పనిలో నిమగ్నమయ్యారు. ఊహించిన విధంగా ఐరన్ కరిగే ట్యాంకర్‌పై ఉన్న మూత పెద్దశబ్దంతో ఎగిసిపడడంతో మృత్యువు కార్మికులను చుట్టుముట్టింది. ఎర్రగా కాగిన ఐరన్ ద్రవం పైకి చిమ్మి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముబారక్‌పై ఎక్కువగా పడడంతో ఒళ్లంతా కాలిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. మరో కార్మికుడు అమలాపురానికి చెందిన వి.శివశంకర్‌కుమార్ (38) గొల్లపూడిలోని ఆంధ్ర ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి మరణించాడు. వీరి మరణంతో కుటుంబాలు దిక్కులేనివయ్యాయి.

కార్మికులంతా పనిలో ఉంటే..

ఈ ప్రమాదం జరిగే ప్రదేశంలో కార్మికులంతా పనిలో ఉంటే, అధిక సంఖ్యలో ప్రాణనష్టం సంభవించేదని కార్మికులు పేర్కొంటున్నారు. మొత్తం 150 మంది కార్మికులకు గానూ 142 మంది సాయంత్రం 5.45 గంటలకు డ్యూటీ దిగివెళ్లిపోయారు. మిగిలిన ఎనిమిది మంది ఐరాన్ ట్యాంకర్ పనిముగించే క్రమంలో నిమగ్నమై ఉండగా ఈ ప్రమాదం జరిగింది.

అందరి పరిస్థితీ విషమమే..






చికిత్స పొందుతున్న రమేష్ , ఉమాశంకర్ భారతి, ఎండి జబ్బర్, రమేష్ నాయక్

- గొల్లపూడి ఆంధ్రా ఆస్పత్రికి 8 మంది బాధితులు
- ప్రాణాపాయంలో ఏడుగురు

లబ్బీపేట (విజయవాడ తూర్పు): గన్నవరం మండలం సూరంపల్లిలోని జీఎస్ ఎల్లాయ్ కాస్టింగ్ కంపెనీలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన ఎనిమిది మందిని గొల్లపూడిలోని ఆంధ్రా హాస్పటల్‌కు తరలించారు. వారిలో ఒకరు మృతిచెందగా, మిగిలిన ఏడుగురి పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. 70 నుంచి 90 శాతం మేర కాలిన గాయాలతో ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతూ చికిత్స పొందుతున్నారు.

ఆంధ్రా హాస్పటల్‌కు వచ్చిన వారువీరే..

సూరంపల్లిలోని జీఎస్ ఎల్లాయ్ కాస్టింగ్ కంపెనీ ప్రమాదంలో గాయాలైన వారిలో ఒడిశాకు చెందిన సత్యనారాయణ (35), గుంటూరు జిల్లాకు చెందిన అహ్మద్ ముజాహుద్దీన్ (26), చెన్నుపోహారుకు చెందిన పి.శివశంకర్‌కుమార్ (35), బీహార్‌కు చెందిన ఉమాశంకర్ సారథి (31), తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి చెందిన వి.బాబాప్రసాద్ (32), ఒడిశాకు చెందిన రమేష్ (40), రమేష్ నాయక్ (40), బీహార్‌కు చెందిన ఎండీ జబ్బార్ (32) ఉన్నారు. వీరిలో పి.శివశంకర్‌కుమార్ మృతిచెందగా, మిగిలిన ఏడుగురు ప్రాణాపాయస్థితిలో చికిత్స పొందుతున్నారు.

ఘటన వివరాలు చెప్పలేక..

అగ్ని ప్రమాదంలో తీవ్రగాయాలైన వారు ఘటన వివరాలను చెప్పలేకపోతున్నారు. అందరూ విధులు ముగించుకుని బయటకు వస్తున్న సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని, ఏం జరిగిందో తెలియదంటూ ఘటన వివరాలను బాధితులు పూర్తిగా చెప్పలేకపోయారు. అసలు మంటల్లో ఎంతమంది చిక్కుకున్నారో కూడా తెలియదంటూ రోదిస్తున్నారు. కాగా, బాధితులందరూ ఇతర ప్రాంతాలకు చెందినవారేనని, జీవనోపాధి కోసం వచ్చి ప్రమాదంలో చిక్కుకుపోయినట్లు సహచర కార్మికులు చెబుతున్నారు.

కలెక్టర్ పరామర్శ

జీఎస్ ఎల్లాయ్ కాస్టింగ్ కంపెనీ ప్రమాదంలో తీవ్రగాయాలై ఆంధ్రా హాస్పటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను కలెక్టర్ లక్ష్మీకాంతం శనివారం రాత్రి పరామర్శించారు. బాధితుల నుంచి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని, తమ అధికారులు ఘటనాస్థలానికి వెళ్లినట్లు తెలిపారు.

పరిస్థితి విషమమే : డాక్టర్ ఎం.రవీంద్రనాథ్, ఇన్‌చార్జి ఆంధ్రా హాస్పటల్స్

ఆస్పత్రి చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉన్నట్లు డాక్టర్ రవీంద్రనాథ్ తెలిపారు. అందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

శ్రమిస్తే విజయం తథ్యం

- ఒలింపిక్ పతక విజేత కరణం మల్లేశ్వరి
- ముగిసిన విజ్ఞాన్ మహోత్సవ్



కరణం మల్లేశ్వరిని సన్మానిస్తున్న అతిథులు

చేబ్రోలు (పొన్నూరు) : విద్యార్థులు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు తీవ్రంగా శ్రమిస్తే కచ్చితంగా విజయం సాధించవచ్చునని ఒలింపిక్ పతక విజేత, ప్రముఖ వెయిట్ లిఫ్టర్ కరణం మల్లేశ్వరి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో నిర్వహించిన రెండు రోజుల విజ్ఞాన్ మహోత్సవ్–2018 ముగింపు వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. మల్లేశ్వరి మాట్లాడుతూ మన జీవితంలో ప్రతి రోజూ ముఖ్యమేనని, సమయాన్ని వృథా చేయరాదన్నారు. ప్రతివారిలోనూ ఏకాగ్రత, నిరంతర సాధన, క్రమశిక్షణ, పెద్దలంటే గౌరవం, పట్టుదల, లక్ష్యంపై దృష్టి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక అంతర్గత శక్తి ఉంటుందని, దాన్ని గుర్తించి సాధన చేస్తే తప్పకుండా విజయం సాధించవచ్చని తెలిపారు. విజ్ఞాన్ విద్యా సంస్థల ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ మహిళలు ఉత్సాహంగా ఆటల్లో పాల్గొనడం గర్వకారణమని తెలిపారు. వాలీబాల్ పోటీల్లో ఏకంగా 21 మహిళా జట్లు పాల్గొనడం హర్షణీయమన్నారు. అనంతరం విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్న విద్యార్థినులు

వివిధ పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలతో పాటు రూ.25 లక్షలకుపైగా విలువైన నగదు బహుమతులను అతిథులు అందజేశారు. విజ్ఞాన్ యూనివర్సిటీ చాన్స్‌లర్ ఆచార్య కె.రామ్మూర్తినాయుడు, వీసీ ఎంవైఎస్ ప్రసాద్, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, మహోత్సవ్ కన్వీనర్, డీన్ ఆర్‌అండ్‌డీ డాక్టర్ విధు కాంప్రుత్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

వివిధ పోటీల విజేతలు

టెన్నికాయిట్ : 1.ఎంఐసీ కళాశాల, 2.విజ్ఞాన్ యూనివర్సిటీ. వాలీబాల్ (పురుషులు) : 1. సెయింట్ ఆన్స్, 2. విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. వాలీబాల్ (మహిళలు) : 1. జీఎన్‌ఐటీఎస్, 2. విజ్ఞాన్ యూనివర్సిటీ.



విద్యార్థుల కబడ్డీ పోటీ

త్రోబాల్ : 1. జీఎన్‌ఐటీఎస్, 2. విజ్ఞాన్ యూనివర్సిటీ. బాస్కెట్ బాల్ : 1. ఎంఎల్‌ఆర్‌ఐటీ, 2. విజ్ఞాన్ యూనివర్సిటీ. కబడ్డీ : 1. కేఎల్‌యూ, 2. పీవైడీఏహెచ్ ఇంజినీరింగ్ కళాశాల. ఫుట్‌బాల్‌లో సూడాన్ దేశానికి చెందిన విజ్ఞాన్ విద్యార్థులు, విజయవాడ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY


పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

ఇంగ్లీష్ – జవాబు – Snowfall

క్రికెట్ బెట్టింగ్ ముఠా ఆటకట్టు

- ముఠాలో ముగ్గురు రెంటచింతలకు చెందిన టీడీపీ నేతలు
- ఒకరు మండల ఉపాధ్యక్షుడు
- వీరికి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో క్రికెట్ బుకీలతో సంబంధాలు
- హైదరాబాద్ నుంచి ఆన్‌లైన్ ద్వారా బెట్టింగ్ దందా

సాక్షి, గుంటూరు: క్రికెట్ బెట్టింగ్, పేకాట, కోడి పందేలు ఇలా జూదాలు నిర్వహిస్తూ యువత, చిరుద్యోగుల కుటుంబాలను ఛిద్రం చేస్తున్న అధికార పార్టీ ముగ్గురు నేతలు హైదరాబాద్‌లోని బాచుపల్లి పోలీసులకు పట్టుబడ్డారు. రెంటచింతల మండలానికి చెందిన గొంతు రవికిరణ్‌రెడ్డి, కాసాని కోటిరెడ్డి, ఎం అజయ్‌రెడ్డిలు క్రికెట్ బెట్టింగ్ ముఠాగా ఏర్పడి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ప్రధాన బుకీలను నియమించుకున్నారు. వీరు ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్‌లు నిర్వహిస్తూ అక్రమంగా కోట్లు గడించారు. గ్రామాల్లో యువకులు, చిరు ఉద్యోగులు, చిన్న చిన్న గుమస్తాలకు బెట్టింగ్ వ్యవసాన్ని అలవాటు చేశారు. రవికిరణ్‌రెడ్డి బెట్టింగ్ డబ్బులతో తన సోదరుడైన గొంటు సుమంత్‌రెడ్డిని రెంటచింతల ఎంపీటీసీగా నిలబెట్టి గెలిపించారు. ప్రస్తుతం ఆయన రెంటచింతల మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా ఉన్నారు. రవికిరణ్‌రెడ్డి మాత్రం బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో మకాం వేసి రాష్ట్ర స్థాయిలో క్రికెట్ బెట్టింగ్‌లతోపాటు వివిధ రకాలైన జూదాలు నిర్వహిస్తున్నారు.

ప్రధాన బుకీలతో ముఠాగా ఏర్పడి..

పశ్చిమ గోదావరి జిల్లాలోని ద్వారాక తిరుమలకు చెందిన వెంకిబాబుతోపాటు జిల్లాలోని దాచేపల్లి పట్టణానికి చెందిన ఓ ప్రధాన బుకీతో కలిసి రవికిరణ్‌రెడ్డి అంతర్‌రాష్ట్ర ముఠాగా ఏర్పడ్డారు. రెంటచింతలకు చెందిన మరో ఇద్దరు టీడీపీ నేతలు కోటిరెడ్డి, అజయ్‌రెడ్డి ద్వారా పలు ప్రాంతాలకు బెట్టింగ్ లైనులు కలుపుతూ వ్యవహారాన్ని చక్కబెడుతున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన గుంటూరు రూరల్ ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ క్రికెట్ బెట్టింగ్ విషయంలో రవికిరణ్‌రెడ్డిని గుంటూరు పిలిపించి వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుత రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకటప్పలనాయుడు సైతం క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంపై సీరియస్‌గా ఉండటంతో బయట ప్రాంతాల నుంచి ఆన్‌లైన్ ద్వారా జిల్లాలో ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వ్యవహారాన్ని నడుపుతున్నట్లు తెలిసింది.

ఇలా దొరికారు

హైదరాబాద్ ప్రగతినగర్‌లోని లక్ష్మీ నిలయం పెంట్‌హౌస్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా మాదాపూర్, శంషాబాద్ ఎస్‌వోటీ పోలీసులు, బాచుపల్లి పోలీసులు కలిసి శుక్రవారం సాయంత్రం దాడి చేసి పట్టుకున్నారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న గొంటు రవికిరణ్‌రెడ్డి, కాసాని కోటిరెడ్డి, ఎం.అజయ్‌రెడ్డిలతోపాటు పశ్చిమ గోదావరి జిల్లా ఉంగుటూరు మండలం కై కారం గ్రామానికి చెందిన గున్ను అప్పన్నలను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 15,28,460 నగదు, మూడు ల్యాప్‌టాప్‌లు, ఒక నోట్ ప్యాడ్, ఒక మ్యూనికేటర్, 26 నోకియా ఫోన్లు, 17 మొబైల్ ఫోన్‌లు, శ్యామ్‌సన్ ఎల్‌ఈడీ టీవీ, రెండు స్కోరింగ్ పుస్తకాలు, నాలుగు చెక్‌బుక్‌లు, నాలుగు డెబిట్ కార్డు, రెండు ఆధార్ కార్డులు, ఓ ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంత పెద్ద మొత్తంలో బెట్టింగ్ ముఠాను అరెస్టు చేయడం ఇదే ప్రథమం.

ఆస్ట్రేలియా లీగ్‌లపైనా బెట్టింగ్

ఇండియాలో ఐపీఎల్ మ్యాచ్‌ల మాదిరిగా ఆస్ట్రేలియాలో ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో ప్రీమియర్ లీగ్‌లు జరుగుతాయి. ఈ సమయంలో ఆన్‌లైన్ ద్వారా వివిధ ప్రాంతాలకు లైన్ ఇచ్చి బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. అయితే ద్వారకా తిరుమలకు చెందిన మెయిన్ బుకీ వెంకిబాబుతోపాటు దాచేపల్లికి చెందిన మరో బుకీలని పోలీసులు అరెస్టు చేయాల్సి ఉంది. హైదరాబాద్‌లో బెట్టింగ్ నిర్వహిస్తూ రవికిరణ్ రెడ్డి ఇప్పటికే రెండు, మూడు మ్యాచ్‌లకు సంబంధించిన నగదును వెంకిబాబుకు చేరవేసినట్లు పోలీసులు విచారణలో తేలింది.



అధికారపార్టీ ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలుపుతూ రెంటచింతలలో రవికిరణ్‌రెడ్డి, ఆయన సోదరుడు సుమంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

రెంటచింతలలో కలకలం

అధికార పార్టీ రెంటచింతల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంతు సుమంత్‌రెడ్డి సోదరుడు రవికిరణ్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు టీడీపీ నేతలు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ హైదరాబాద్ పోలీసులకు పట్టుబడ్డారనే వార్త జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గత ఏడాది సంక్రాంతి సందర్భంగా రవికిరణ్‌రెడ్డితోపాటు, మరి కొందరు రెంటచింతల పట్టణ శివారు ప్రాంతంలోని నర్సరీల వద్ద కోడి పందేలు, పేకాట భారీ ఎత్తున నిర్వహించినట్లు సమాచారం. పల్నాడు పాంతానికి చెందిన అధికార పార్టీ ముఖ్యనేత అండతో పోలీసులను సైతం మేనేజ్ చేసి ఈ పందేలు నిర్వహించినట్లు తెలిసింది.

అడవి తల్లికి ఆత్మబంధువు

- అడవుల్లో కార్చిచ్చును పసిగట్టే ప్రయోగాలు చేసిన యువ శాస్త్రవేత్త
- అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న జిల్లా వాసి

SUNDAY SPECIAL

యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం రైతు కూలి వెంకటేశ్వర్లు, బుల్లెమ్మ దంపతులకు నరసింహారావు, మాధవీ ఇద్దరు సంతానం. పెద్దవాడైన నరసింహారావు నాలుగు నెలల కిందటే విశాఖకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యూలాతో వివాహమైంది. ఏడో తరగతి వరకు స్థానికంగానూ, 8 నుంచి 10 వరకు నెల్లూరు జిల్లా, ఇంటర్, డిగ్రీ నరసరావుపేట, చిలకలూరిపేట, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌ను ఆంధ్రా యూనివర్సిటీలో పూర్తి చేశాడు. 2008లో పీజీసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంకును సాధించాడు. గుంటూరులోనే ఎంటెక్ కంప్యూటర్ సైన్స్‌ను ముగించుకుని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగేళ్లపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశాడు. ఆ తర్వాత ఏయులో విపత్తు నిర్వణశాఖ విభాగంలో ప్రవేశించి పీజీ డిప్లొమో, హైదరాబాద్ ఎస్‌ఐఆర్‌డీ అండ్ సీఆర్‌లో జియో స్పెషియల్ టెక్నాలజీపై పీజీ డిప్లొమో చేశాడు. 2013 డిసెంబర్ 28న ప్రారంభించిన పరిశోధన 2017 డిసెంబర్ 28వ తేదీతో పూర్తి చేయగలిగాడు.


భూటాన్‌లో అంతర్జాతీయ యువశాస్త్రవేత్త అవార్డు అందుకుంటున్న నరసింహారావు (ఫైల్)

అన్వేషణకు అక్కడే బీజం

ఎంటెక్ చేస్తున్న సమయంలో నరసింహారావుకు రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రాజెక్టుల నిర్వహణ ఎంతో ఉత్సాహాన్నిచ్చేది. ఆ రెండేళ్ల కాలంలో పరిశోధనపై ఆసక్తి పెరిగింది. శాస్త్రవేత్త కావాలనే ఆలోచనకు ఆనాడే బీజం పడింది. నాటి నుంచే తన పరిశోధనకు శ్రీకారం చుట్టాడు.

కంబాలకొండే పరిశోధన ప్రాజెక్టు

2014 నవంబర్ 24న విశాఖలోని రిజర్వ్ ఫారెస్టులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్నికీలలను ఆర్పేందుకు ఆర్మీ సైతం రంగంలోకి దిగి హెలికాప్టర్‌ల ద్వారా మంటలను అదుపులోకి తీసుకురావల్సి వచ్చింది. ఈ ఘటనే అగ్ని ప్రమాదాల నుంచి అడవులను కాపాడి పర్యవరణ పరిరక్షణకు పరిశోధించేలా చేసింది. అందుకు కంబాలకొండ ఫారెస్టు తన పరిశోధనకు వేదికగా మారింది.

పరిశోధన ఫలితమిలా..

ఏయూ జియో ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య జగదీశ్వరరావు పర్యవేక్షణలో అడవుల్లో అగ్ని ప్రమాదాలను ముందుగా గుర్తించి నివారించడం ఎలా అనే విషయాలపై నరసింహారావు పరిశోధన సాగించాడు. 'డెసిషన్ సపోర్టు సిస్టం ఫర్ ఫారెస్టు ఫైర్ మేనేజ్‌మెంట్ ఇన్ కంబాలకొండ రిజర్వ్ ఫారెస్ట్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ఇండియా' అనే అంశంపై అన్వేషణ కొనసాగింది. దీని కోసం 'సెమాంటిక్ వెబ్' విధానాన్ని ఉపయోగించాడు. ఏ రకమైన ప్రమాదం రానుంది, ఎలాంటి హాని జరగనుందనే విషయాలను 'ఇమేజ్ ప్రోసెసింగ్ అల్గారీథమ్ సిస్టం' ద్వారా తెలుసుకోవచ్చని తన పరిశోధనతో నిరూపించాడు. ప్రమాదం ఎక్కడ నుంచి ప్రారంభమై, ఏ దిశగా పయనిస్తుందో 'డ్రోన్ రిమోట్ సెన్సింగ్'తో ఫొటో, వీడియోలను చిత్రీకరించాడు. వాటన్నింటినీ సెన్సార్ల ద్వారా విపత్తు నిర్వహణ శాఖకు సంకేతాలను అందే విధంగా రూపకల్పన చేశాడు.

పరిశోధనకు ప్రోత్సాహమేదీ ?



భూకంపం, సునామీ, తుఫాను వల్ల నష్టం ఒక ప్రాంతానికే పరిమితం. కానీ పర్యవరణాన్ని కాపాడుకోకుంటే జీవకోటి కనుమరుగవుతుంది. అందుకే అడవులను కాపాడే పరిశోధనలు చేశాను. మా వంటి పరిశోధకులకు యూనివర్సిలు, ప్రభుత్వాలు ఆర్థికంగా ప్రోత్సాహమివ్వాలి. అప్పుడే భారతదేశం పరిశోధన రంగాల్లో అగ్రపథాన నిలుస్తుంది. మేమూ కొత్త పరిశోధనలు చేసేందుకు అవకాశం వస్తుంది. **గుడికందుల నరసిహారావు,**
పరిశోధకుడు, జియో ఇంజనీరింగ్ విభాగం, ఆంధ్రా యూనివర్శిటీ

జాతీయ, అంతర్జాతీయ యువ శాస్త్రవేత్త అవార్డులు..

'ఏపీ సైన్స్ కాంగ్రెస్ –2017'ను ఏయూలో నవంబర్‌లో నిర్వహించారు. ఇస్రో, ఎన్‌ఐవో, సీఎస్‌ఐఆర్ లేబరేటరీస్ నుంచి వచ్చిన సైంటిస్టులు తమ పరిశోధనలతో పోటీ పడ్డారు. విపత్తుల నిర్వహణకు 'ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' విధానం ఐటీకి జోడించే విషయాలను చెప్పి నరసింహారావు తన ప్రతిభను చాటుకున్నాడు. దీంతో రాష్ట్ర మానవ వనరులు శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి యువ శాస్త్రవేత్త అవార్డు అందుకున్నాడు. డిసెంబర్ 9న భూటాన్ చుక్కా ప్రాంతంలో 'అంతర్జాతీయ సైన్స్ కాంగ్రెస్ –2017' జరిగింది. పది దేశాలకు చెందిన పరిశోధకులు పాల్గొని తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. అన్నింటిలోనూ నరసింహారావు పరిశోధనే ఉత్తమంగా నిలిచింది. దీంతో అంతర్జాతీయ యువశాస్త్రవేత్త అవార్డు దక్కింది.

ఆర్డీవో, తహసీల్దార్‌లను సస్పెండ్ చేయిస్తారా ?


విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

- స్పీకర్ కోడెలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సవాల్
- పేటలో కోట కేంద్రంగానే అన్ని అక్రమాలు
- రాష్ట్ర వ్యాప్తంగా దిగజారిన నరసరావుపేట ప్రతిష్ట

నరసరావుపేట: కిడ్నీ రాకెట్ వ్యవహారంలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు దమ్ము, ధైర్యం ఉంటే ఆర్డీవో, తహసీల్దార్‌లను సస్పెండ్ చేయించి న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. ఈ వ్యవహారంతో నరసరావుపేట పరువు రాష్ట్ర వ్యాప్తంగా గంగలో కలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీవో, తహసీల్దార్ అవకతవకలకు పాల్పడినట్లుగా కిడ్నీ మార్పిడి అనుమతుల ఉత్తర్వులే చెబుతున్నాయన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిడ్నీ ఇచ్చేందుకు వచ్చిన వారి ధ్రువపత్రాలు ఆర్డీవో స్థాయిలో ఒక బోర్డు ద్వారా విచారించి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలోని కమిటీకి పంపించాలన్నారు. కిడ్నీ ఇచ్చేందుకు వచ్చిన వ్యక్తికి నరసరావుపేటలో మూడు నెలలు నుంచి ఉంటున్నట్లుగా రెసిడెన్స్ సర్టిఫికెట్ ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. కిడ్నీల కోసం అమాయకులను బలి చేయడం దారుణమన్నారు. అధికారులకు ఎవరైనా రికమెండేషన్ చేసినా వారి బాధ్యతలను మాత్రం ఎప్పుడూ మర్చిపోకూడదన్నారు. గతంలో జరిగిన మూడు ఆపరేషన్లలో ఎవరు కిడ్నీలు ఇచ్చారు, ఎవరు పంపించారు, ఎక్కడ ఆపరేషన్ చేశారు అనే దానిపై సమగ్రంగా విచారణ చేయాలని కోరారు. స్పీకర్ కోడెల, ఆయన కుమారుడు చెబితేనే తహసీల్దార్ కార్యాలయంలో పనులు జరుగుతున్నాయన్నారు. కిడ్నీ రాకెట్ వ్యవహారంలోనూ వీరి ప్రమేయంపై అనుమానాలు వ్యక్తం చేశారు. నకిలీ మందులు, కల్తీ సరుకులు, బెట్టింగ్‌ల వంటి సంఘటనలతో నరసరావుపేటను భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. కిడ్నీ రాకెట్‌పై కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

రాజధాని జిల్లాలో ఫ్లోరోసిస్ భూతం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది. అన్ని వయసుల వారూ ఫ్లోరైడ్‌తో అనారోగ్యానికి గురవుతున్నారు. జిల్లాలో 36 మండలాల్లో సమస్య తీవ్రంగా ఉన్నట్లు వైద్యాధికారుల గణాంకాలు తెలియజేస్తున్నాయి.

జిల్లాలో ఫ్లోరైడ్!



గుంటూరులోని ఫ్లోరోసిస్ నియంత్రణ కార్యాలయం

- 36 మండలాల్లో ఫ్లోరోసిస్ సమస్య
- నూజెండ్ల మండలంలో అత్యధికం

గుంటూరు మెడికల్ : ఫ్లోరోసిస్ బారిన పడకుండా ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమాన్ని జిల్లాలో 2013 జూన్‌లో ప్రారంభించింది. 2017 డిసెంబర్ వరకు 426 పాఠశాలల్లో 14,982 మంది విద్యార్థులకు పరీక్షలు చేయగా వారిలో 1,819 మంది దంత ఫ్లోరోసిస్ సమస్యతో బాధపడుతున్నట్లు సర్వేలో తేలింది. అలాగే, 262 గ్రామాల్లో 5,822 ఇళ్ళల్లో 20,349 మందిని పరీక్ష చేయగా 2,344 మంది ప్రజలు దంత సమస్యతో, 35 మంది ఎముకల సంబంధిత ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్నారని తేలింది. అత్యధికంగా న్యూజెండ్ల మండలంలో 277 మంది విద్యార్థులు, 423 మంది పెద్దవారు ఫ్లోరోసిస్‌తో ఇబ్బందిపడుతున్నారు.

ఫ్లోరోసిస్ రాకుండా...

ఫ్లోరైడ్‌తో కలుషితమైన నీటిని తీసుకోకూడదు. ఫ్లోరైడ్ అధికంగా ఉన్న ప్రదేశాల్లో పండిన కూరగాయలు, పాలు, టీ, మాంస ఉత్పత్తులు తీసుకోకూడదు. బ్లాక్ టీ, సుపారీ, రాక్ సాల్ట్, పాన్‌పరాగ్, పొగాకు వాడకూడదు. ఫ్లోరైడ్ కల్గిన టూత్‌పేస్టులు, మౌత్‌వాష్ వాడరాదు. అల్యూమినియం పాత్రలను వంట చేసేందుకు వాడకూడదు. రక్షిత మంచినీటిని తాగాలి. పాలు, పెరుగు, జున్ను, బెల్లం, ఆకుకూరలు, జీలకర్ర, మునగకాడలు, ఉసిరి, జామ, నిమ్మ, నారింజ, టమాటా, పప్పుధాన్యాలు, వెల్లుల్లి, అల్లం, ఉల్లి, క్యారెట్, బొప్పాయి, చిలకడ దుంపలు.. ఫ్లోరోసిస్ నివారణ, నియంత్రణకు దోహదపడతాయి.

ఉచిత వైద్య పరీక్షలు...



వ్యాధి బారిన పడకుండా ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు జాగ్రత్తలు వివరించి, వ్యాధి బాధితులకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నాం. పాఠశాల విద్యార్థులకు మందు బిళ్ళలు కూడా ఉచితంగా ఇస్తున్నాం. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు డీఎంహెచ్‌వో కార్యాలయంలోని మా విభాగంలో ఉచితంగా ఫ్లోరైడ్ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నాం.

– డాక్టర్ కె. గిరిధర్‌కుమార్, జిల్లా ఇన్‌చార్జి

ఫ్లోరోసిస్‌తో అనేక అనర్థాలు..



ఎముకల ఫ్లోరోసిస్‌తో కాళ్లు, చేతులు వంకరపోవటం, వెన్నెముక కట్టెలా బిగుసుపోవటం, కండరాలు, లిగమెంట్స్, కణజాలాలు, ఎర్ర రక్తకణాలు, వీర్య కణాలు, ఉదరభాగంలోని జీర్ణ వ్యవస్థపై దీని ప్రభావం కనిపిస్తుంది. ఎముకలు పెళుసుబారిపోతాయి. దంత ఫ్లోరోసిస్ వల్ల పళ్ల పసుపు లేదా గోధుమ రంగు నుంచి నలుపుగా మారతాయి. పిల్లలో ఎక్కువగా ఈ సమస్య ఉంటుంది.

– డాక్టర్ జె. నరేష్‌బాబు, వెన్నెముక శస్త్రచికిత్స నిపుణులు

చేనేతకు కరణం మల్లేశ్వరి ఫిదా!


చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న కరణం మల్లేశ్వరి

మంగళగిరిలోని చేనేత వస్త్రాలకు ఒలింపిక్ కాంస్య పతాక విజేత, వెయిట్ లిఫ్టర్ కరణం మల్లేశ్వరి ఫిదా అయిపోయారు. శనివారం మంగళగిరికి వచ్చిన ఆమె ఓ వస్త్ర దుకాణంలో చేనేత వస్త్రాలను పరిశీలించారు. నేతన్నల పని తీరుకు ఆమె ముగ్ధురాలయ్యారు. కొన్నింటిని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేత వస్త్రాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. ప్రస్తుతం తాను ఎఫ్‌సీఐలో పని చేస్తున్నానని, ఆ సంస్థ నుంచి ప్రతిభ గల క్రీడాకారులకు ఉపకార వేతనాలు అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

– మంగళగిరి రూరల్

12 నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

తెలగాయపాలెం (కాకుమాను) : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలో ఈనెల 12వ తేదీ నుంచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలగాయపాలెం కాకతీయ యూత్ అధ్యక్షుడు మువ్వా వెంకట శివప్రసాద్ తెలిపారు. కబడ్డీ ఫెడరేషన్ నిబంధనల ప్రకారం నిర్వహించే ఈ పోటీలలో పాల్గొనే వారు ఎలాంటి రుసుము చెల్లించనక్కర్లేదని తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేత జట్లకు రూ20,116, రూ.15,116, రూ.10,116 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. వీటితో పాటు పలు అంశాల్లో బహుమతులు అందిస్తామన్నారు. వివరాలకు 9912360900, 7032838491 లో సంప్రదించాలన్నారు.

ముస్లింలకు సబ్ ప్లాన్

జగన్ ప్రకటనపై మైనార్టీ వర్గాల హర్షం

మంగళగిరి రూరల్ : ముస్లింలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి మైనార్టీ వర్గాల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంపై ముస్లిం మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. మంగళగిరి పట్టణంలో వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్ ఫిరోజ్ అధ్యక్షతన మైనార్టీ సెల్ నాయకులు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ ముస్లింలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని జగన్ చేసిన ప్రకటన యావత్ ముస్లింలు హర్షించే విధంగా ఉందన్నారు. ముస్లింల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ఎప్పుడూ ముందుంటుందని జగన్ ప్రకటనతో స్పష్టమైందని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు షేక్ శీను, ఎంపీటీసీ షేక్ హసన్, జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ అబ్దుల్ రజాక్, షేక్ బిలాల్, సయ్యద్ సమద్, రషీద్, షేక్ బాబు, దావూద్ బేగ్, ఎస్కే ఖాజా, మాబు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వాటా దళిత బహుజనుల హక్కు

మానవ హక్కుల ప్రచారోద్యమ జాతీయ ప్రధాన కార్యదర్శి పాల్ దివాకర్

నెహ్రూనగర్ (గుంటూరు) : బడ్జెట్ వాటాను దళిత, గిరిజనుల హక్కుగా అమలు పర్చేందుకు ఉద్యమించాలని మానవ హక్కుల ప్రచారోద్యమ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్. పాల్ దివాకర్ పిలుపునిచ్చారు. బ్రాడీపేటలోని మహిమ గార్డెన్స్‌లో శనివారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, దళిత బహుజనుల అభివృద్ధిపై జరిగిన రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్య కోసం కేటాయించిన వేలాది కోట్ల రూపాయలు సరైన ప్రణాళికలు లేకపోవడం వలన ఖర్చు కాకుండా మురిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజన నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్ళి వారి ప్రాధాన్యతలకనుగుణంగా పథకాలు, కార్యక్రమాలు రూపొందించి వాటిని ప్రభుత్వం ముందుంచాలని కోరారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సబ్ ప్లాన్ చట్టం స్ఫూర్తితో బడ్జెట్‌ను ఖర్చు చేస్తేనే దళిత గిరిజనుల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, ప్రజా సంఘాల నాయకులు బోస్, బాబు, చిట్టిబాబు, జ్యోతి, కోటేశ్వరరావు, రమాదేవి, దేవపాల్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ


రోడ్డు పక్కకు పల్టీ కొట్టిన లారీ

రాయపూడి (తుళ్లూరు రూరల్) : ముందు వెళ్తున్న పాఠశాల బస్సును వెనుక వస్తున్న లారీ ఢీ కొట్టిన ఘటన తుళ్లూరు మండలం రాయపూడి గ్రామం వద్ద శనివారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వేగంగా వస్తూ పాఠశాల బస్సును దాటుతున్న సమయంలో లారీ ఎదురు టైరు పేలింది. దీంతో పక్కన ఉన్న పాఠశాల బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో పాఠశాల బస్సు రెండు పల్టీలు కొట్టి పక్కన ఉన్న కాలువలో పడింది. లారీ రెండో వైపు కాలువలో పడింది. అయితే, బస్సులో పిల్లలు లేకపోవడంతో ఎలాంటి ఉపద్రవం చోటు చేసుకోలేదు సమాచారం తెలుసుకున్న తుళ్లూరు సీఐ యు. సుధాకరరావు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన బస్సు డ్రైవర్, క్లీనర్లను చికిత్స నిమిత్తం తన వాహనంలో ఆసుపత్రికి తరలించారు. అనంతరం లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు సుధాకరరావు తెలిపారు.

జిల్లా జూనియర్ రెజ్లింగ్ జట్ల ఎంపిక


రెజ్లింగ్ ఎంపికల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

గుంటూరు స్పోర్ట్స్ : గుంటూరు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అండర్–17, 19 బాలబాలికల జిల్లా జూనియర్ రెజ్లింగ్ జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన వారందరూ ఈ నెల 10 నుంచి 12 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొంటారు. ప్రకాశం జిల్లాలోని టంగుటూరు ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.రాంబాబు తెలిపారు. స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిగిన జట్ల ఎంపిక ప్రక్రియలో 55 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

జట్ల వివరాలు :

ఫ్రీ స్టైల్ బాలుర విభాగం : ఎం.హరితేజ, పి.సత్యంరాజు, ప్రసన్న మణికుమార్, నూర్ రబ్బాని, పి.నాగ వెంకటేశ్వర్లు, పి.మల్లికార్జునరావు, ఎం.సాయి ప్రకాశ్, వి.సాయి ఫణిచారి.

గ్రీకో రోమన్ బాలుర విభాగం : ఎస్.జగదీశ్, పి.కార్తీక్, డి.లీలా ఉమామహేశ్వరరావు, టి.భార్గవ రెడ్డి.

ఫ్రీ స్టైల్ బాలికల విభాగం : డీవీ నాగలక్ష్మి, వై.అనూష, షేక్ హసీనా.

బూజుపట్టిన 'చంద్రన్న' బెల్లం

సరుకుల్లో నాణ్యత లేదని కార్డుదారుల ఆవేదన



చంద్రన్న కానుకల్లో బూజు పట్టిన బెల్లం

అమృతలూరు (వేమూరు) : సంక్రాంతి చంద్రన్న కానుక ప్రతి ఇంటా కాంతి.. అంటూ టీడీపీ నాయకులు జన్మభూమి గ్రామ సభల్లో ఊదరగొడుతున్నారు. అయితే, ఆచరణలో మాత్రం నేతి బీరకాయ చందంగా మారింది. జన్మభూమి – మా ఊరు కార్యక్రమాల్లో ఆర్భాటంగా పంపిణీ చేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుక సరుకుల్లో నాణ్యత ఉండటం లేదు. బూజు పట్టిన సరుకులు పంపిణీ చేస్తున్నారని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుండూరు మండలంలోని వలివేరులో పాత వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో స్థానిక కార్డుదారులు శనివారం చంద్రన్న కానుకలు తెచ్చుకున్నారు. ఇంటికి వచ్చి చూడగా బెల్లం అంతా బూజు పట్టి ఉంది. ఒకరిద్దరివి కావు.. అందరి సరుకులు ఇలానే ఉన్నాయి. మిగతా సరుకులు కూడా నాసిరకంగా ఉన్నాయని కార్డుదారులు వాపోయారు. చంద్రన్న కానుకలు తీసుకున్న గురవారెడ్డి అనే కార్డుదారుడు ఇంటికి వచ్చి చూడగా బెల్లం పాడైపోయి బూజు పట్టి ఉండటాన్ని గుర్తించాడు. దీనిపై కొందరు కార్డుదారులు వెళ్లి రేషన్ డీలర్‌ను అడిగితే, తమకు ఇచ్చిన సరుకులనే పంపిణీ చేస్తున్నామని సమాధానం చెప్పారు.

పరిహారం.. పరిహాసం

- 2016 వరదలకు నష్టపోయిన రైతాంగం
- మిర్చిరైతులకు అందిన నష్టపరిహారం
- మిగిలిన పంటలకు ఎప్పుడో...?

పిడుగురాళ్లటౌన్: 2016లో బీభత్సమైన వర్షాలు, వరదలు ఊర్లను ముంచెత్తాయి. పల్నాడులో పొలాలు అధికశాతం రెండురోజులు నీటిలోనే ఉండిపోయాయి. అకస్మాత్తుగా వచ్చిన వరదకు రైతులు నిండామునిగారు. ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని ప్రకటించడంతో కొంతైనా నష్టం పూడ్చుకోవచ్చని రైతులు ఆశపడ్డారు. అయితే సాగు కోసం చేసిన అప్పులకు వడ్డీలు పెరిగాయికాని, ఏడాదిదాటినా పరిహారం అందలేదు. ఎట్టకేలకు మిర్చిరైతులకు మాత్రమే ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసింది. నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ అయ్యాయి. తీరాచూస్తే రూ.. 50 వేల నుంచి లక్షవరకు నష్టపోయిన రైతులకు రూ. 3 లేదా 5 వేలు మాత్రమే జమకావడంతో నిరాశకు గురయ్యారు. కొందరికి అసలు జమ కాలేదని రైతులు వాపోతున్నారు. దీనికికూడా ప్రజాప్రతినిధుల రికమండేషన్ కావాలంటున్నారని



మిర్చిపొలంలో నీరుచేరిన దృశ్యం (ఫైల్)

రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. కనీవినీ ఎరుగని రీతిలో 2016 సెప్టెంబర్‌లో భారీవర్షాలు, వరదలు పల్నాటి రైతులను అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు, చెరువులు ఆక్రమణలకు గురికావడంతో వరదనీరు వాగులోకి ప్రవహించే మార్గంలేక పొలాల్లో, పట్టణవీధుల గుండా భారీఎత్తున ప్రవహించాయి. అంతేకాక నలభైఏళ్ల తరువాత ఎన్నడూ చూడని విధంగా వరదనీరు ఎలా వచ్చిందో ఏమో పొలాల్లో ప్రవహించింది. దీంతో వేలాది ఎకరాల పంటలు రెండు మూడురోజులు నీటిలోనే ఉండిపోయాయి. దీంతో పత్తి, మిర్చి, వరి, ఇతరత్రా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతన్నలు కోలుకోలేని విధంగా నష్టపోయారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించేందుకు ఇతర జిల్లాల నుంచి వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులచే పిడుగురాళ్ల మండలంలో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వేచేశారు. ఎట్టకేలకు గత ఏడాది డిసెంబర్ చివరలో కేవలం మిర్చి రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమచేశారు. మండలంలో 1565 మంది మిర్చి రైతులకు మాత్రమే నష్టపరిహారం అరకొరగా అందింది. అదికూడా తిరిగిన ఖర్చులకు కూడా సరిపోవని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై పిడుగురాళ్ల ఉద్యానవనశాఖ అధికారి వై. మోహన్‌ను ప్రశ్నించగా ఇతర జిల్లాల అధికారుల సర్వేతో అందరికీ న్యాయం జరగలేదన్నారు. నష్టపరిహారం రానివారు మరలా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఎకరాకు రూ.ఆరువేలు ఇస్తామన్నారు



ప్రభుత్వం ఎకరాకు మిర్చి రైతులకు రూ. 6వేలు ఇస్తామంది. నాకు 2.5 ఎకరాల్లో మిర్చి దెబ్బతింటే కేవలం రూ. 3వేలు మాత్రమే ఖాతాలో జమచేశారు. ఇదేమని ప్రశ్నిస్తే తమ చేతుల్లో ఏమీలేదని, సర్వే ప్రకారం నష్టపరిహారం జమ అవుతుందని అధికారులు చెబుతున్నారు.

ఇనుముక్కల యోహాన్, జూలకల్లు రైతు

నష్ట పరిహారం అందలేదు



2.5 ఎకరాల్లో మిర్చి పంటవేస్తే వరదలకు పూర్తిగా దెబ్బతిన్నది. అప్పటికే రూ. 50 వేలకుపైగా పెట్టుబడి పెట్టాను. కాని నష్టపరిహారం జమ కాలేదు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమదేమీ లేదని మరలా దరఖాస్తు చేసుకోమని చెప్పారు. తిరగటానికే ఖర్చులవుతున్నాయి. నాలాగా చాలామంది తిరుగుతున్నారు.

బీరవల్లి నర్సిరెడ్డి, జూలకల్లు రైతు

జిల్లాబాస్‌ల పర్యటనలతో హైటెన్షన్

బైక్‌పై తండాను సందర్శించిన రూరల్ ఎస్పీ అప్పలనాయుడు



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వినుకొండ : జిల్లా బాస్‌లు ఇద్దరూ నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని హల్‌చల్ చేశారు. కలెక్టర్ కోన శశిధర్, రూరల్ ఎస్పీ వెంకట అప్పల నాయుడులు ఒకే రోజు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనటంతో అధికారుల్లో ఒక్క సారిగా హై టెన్షన్ నెలకొంది. కలెక్టర్ శశిధర్ పట్టణంలోని ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమంలో ప్రసంగించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. నూజెండ్లలో జరిగిన జన్మభూమి సభలో మాట్లాడారు. రూరల్ ఎస్పీ మీతో మీ ఎస్పీ కార్యక్రమంలో భాగంగా బొల్లాపల్లి స్టేషన్‌లో ఫిర్యాదులు స్వీకరించారు. సమీపంలోని లక్ష్మీపురం తండాకు బైక్‌పై వెళ్లి కొద్దిసేపు ముచ్చటించారు.

అధికారులకు ముచ్చెమటలు



అడవిలో నడిచి వెళ్తున్న రూరల్ ఎస్పీ

జిల్లా స్థాయి అధికారులు ఒకే రోజు పలు కార్యక్రమాల్లో పాల్గొనటంతో అధికారులు నానా హైరానా పడ్డారు. ఎక్కడ ఎలాంటి లోపాలు తలెత్తుతాయోనని ఆందోళన చెందారు. అయితే జిల్లా బాస్‌లు పాల్గొన్న కార్యక్రమాలు ప్రశాంతంగా సాగటంతో ఊపిరిపీల్చుకున్నారు. అకస్మాత్తుగా ఎస్పీ లక్ష్మీపురం తండాకు బైక్‌పై బయలుదేరటంతో పోలీసులకు ముచ్చెమటలు పట్టాయి. రూరల్ ఎస్పీ తన తిరుగు ప్రయాణంలో శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు.

కష్టపడి చదివితేనే సమాజంలో గుర్తింపు



పిడుగురాళ్ల: కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కొలకలూరి ఇనాక్ అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి విద్యావిధానం.. తెలుగు సాహిత్యం కార్యక్రమంలో శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇనాక్ మాట్లాడుతూ పేదరికంలో ఉన్నా బాగా చదువుకోవాలని, ఆకలి వేసినా, దప్పిక వేసినా చదువులో రాణించాలని , అప్పుడే మనం మణి మాణిక్యాలుగా గుర్తిస్తారన్నారు. మనసులో దృఢమైన సంకల్పం ఉంటే విజయానికి బాటలు వేస్తుందని, ఆ సంకల్పమే మనకు విజయాన్ని తెచ్చి పెడుతుందని అన్నారు. సమాజంలో ఒకడిలా కాకుండా పుణ్య పురుషుడిగా ఉండాలని, ఆ భావంతోనే ప్రతి ఒక్కరూ ఎదగాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన రచించిన పుస్తకాలను పాఠశాల లైబ్రరీకి అందించారు. అనంతరం ఇనాక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామతులసమ్మ, జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లోక్‌సత్తా గఫూర్, సాహితీ వేత్త మోహన్‌రావు, వినియోగదారుల సంఘం సభ్యులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షాత్కరించిన విరాట్ పర్వం..

తెనాలి: పాత్రోచిత ఆహార్యం, వినసొంపైన గానం, తగిన నర్తనం, చక్కని అభినయం కలగలసిన 'మాలిని' కూచిపూడి నృత్యరూపకం నాటి మహాభారతంలోని విరాట్ పర్వాన్ని సాక్షాత్కరింపజేసింది. స్త్రీలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కీచకుడిలా మరణాన్ని పొందుతారనేది విరాటపర్వం నీతి. టి.పరమాత్మ రచించిన ఈ నృత్యరూపకాన్ని ప్రముఖ సినీదర్శకుడు వేదాంత రాఘవయ్య కనిష్ట సోదరుడి కుమారుల్లో ఒకరైన ప్రఖ్యాత కూచిపూడి నృత్యగురువు, బిస్మిల్లాఖాన్ అవార్డు గ్రహీత వేదాంతం వెంకట నాగచలపతిరావు (వెంకు), ఆయన శిష్యబృందం ప్రదర్శించారు. ఎస్.ఫైన్ ఆర్ట్స్ (హైదరాబాద్), ప్రఖ్య చిల్డ్రన్ ఆర్ట్స్ థియేటర్, సూపర్‌స్టార్‌కృష్ణ ఆర్ట్స్ అకాడమీ, తెనాలి నిర్వహణలో శనివారం రాత్రి ఇక్కడి తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్‌లో ప్రదర్శించిన నృత్యరూపకం ఆద్యంతం అద్భుతంగా సాగింది. అరణ్యవాసం ముగించి, అజ్ఞాతవాసంలోకి అడుగిడిన పాండవులు వివిధ మారుపేర్లతో విరాటుని కొలువులో చేరటంతో ప్రదర్శన ఆరంభించారు. 'మాలిని'పేరుతో ద్రౌపది రాణి సుదేష్ణ కొలువులో కేశాలంకరణ, పుష్పాలంకరణ చేస్తుండగా, రాణి సోదరుడైన కీచకుడు ఆమెను చూసి మోహిస్తాడు. మాలినిని తన మందిరానికి పంపమని, లేకుంటే రాజ్యాన్ని నాశనం చేస్తానని హెచ్చరిస్తాడు. కీచకుడి దురాగతాన్ని మాలిని, మారువేషంలో ఉన్న భీముడికి నివేదించటం, తాను న్నానని భీముడు అభయమీయటం, భీముడు తన మాయోపాయంతో



కీచకుడిని నర్తనశాలకు రప్పించి, అక్కడ మల్లయుద్ధంలో హతమార్చటం కథాంశం. కీచకుడి పాత్రలో వెంకు మాస్టారు తన హావభావాలు, నృత్యంతో మెప్పించారు. వివిధ పాత్రల్లో గోమతి, హిమోలి, సుహాసిని, సౌమ్య, మాళవిక, విస్మయ నటించారు.

సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట పురస్కారం ప్రదానం

రూపకానికి ముందు 'వెంకు మాస్టారు'కు సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట పురస్కారంతో నిర్వాహకులు సత్కరించారు. నాటకరంగ పరిశోధకుడు ఆచార్య మొదలి నాగభూషణశర్మ, మున్సిపల్ చైర్పన్ తెన్నేరు ... చేతుల మీదుగా ఈ గౌరవాన్ని అందజేశారు.

4 లక్షల విలువచేసే గుట్కా ప్యాకెట్ల స్వాధీనం

పిడుగురాళ్లటౌన్: టాస్క్‌ఫోర్స్ పోలీసులు పిడుగురాళ్లలో దాడులు నిర్వహించి సుమారు రూ. 4లక్షల విలువ చేసే 14 బస్తాల గుట్కా ప్యాకెట్లను శనివారం సాయంత్రం పట్టుకున్నారు. ఎస్‌ఐ రఫి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భారీ గుట్కా నిల్వలు ఉన్నట్లు సమాచారం మేరకు పట్టణంలోని గుంటూరురోడ్డు అప్పిరెడ్డి ప్లాట్లలోని దాచేపల్లి సాంబశివరావు గృహంలో దాడులు చేయగా 12 బస్తాల నిల్వలు గుర్తించినట్లు ఎస్‌ఐ తెలిపారు. పట్టణంలోని కొనకంధ్ల వెంకటేశ్వర్లుకు చెందిన గోడౌన్‌లో తనిఖీలు చేయగా 2 బస్తాలు ఉన్నాయని చెప్పారు. 14 బస్తాలను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సాంబశివరావును, వెంకటేశ్వర్లును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పుల్లారావు, స్థానిక , టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ హామీలు మరచిన టీడీపీ ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు

మాచర్ల: ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ పోరాటాలు చేస్తున్నా టీడీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఒక్క రైలును తగులబెట్టగానే కాపులను బీసీల్లో చేరుస్తూ సీఎం అసెంబ్లీలో తీర్మానం చేశారని, అగ్రవర్ణాల మెప్పు పొందడానికి బ్రాహ్మణులు, ఆర్యవైశ్యులు, కాపులకు ఫెడరేషన్లు ఏర్పాటు చేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎస్.రాజు మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలోని నరిశెట్టి కల్యాణ మండపంలో శనివారం 13 జిల్లాల ఎమ్మార్పీఎస్ నాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాదిగల సమస్యలను పరిష్కరించడానికి పెద్ద మాదిగనవుతానని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు, గెలిచిన తర్వాత మాదిగల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మాదిగల త్యాగాలను గుర్తించకుండా వర్గీకరణ విషయాన్ని పట్టించుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. వర్గీకరణపై వెంటనే తీర్మానం జరగాలన్నారు. మాదిగల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మేకల దాసు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. తొలుత మాచర్ల బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు


కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు


పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన


శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు


సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్


కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం


ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత


యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ


ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..


తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం


టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..




చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు

ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.


ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..


పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు


విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు


జన తోరణం..


మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం


కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం


సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

• ఏమైంది తల్లీ


చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత


శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని


చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..


భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు


ఏద్యకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.